AKTHA JYOTI Vijayawada Regd. No. H 543 ఉదయం 122158 ★★ Telephone: 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సారాలో గరళం

రత్నగిరి, అక్టోబర్ 7 — గరళం కలపకుండానే కాలక్రమేణ సారా గరళంచేసినంత చెడుచేస్తుందని మద్యపాన నిషేధవాదులు అంటారు. ఇక్కడికి సమీపంలో గల ఒక గ్రామంలో సారాలో నిజంగా గరళమే కలిసింది. దాన్ని త్రాగిన ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. తీరా విచారిస్తే, ఆసారా జాడీలో ఒక పాము పడి దాన్ని విషపూరితం చేసిందని తేలింది.

సంపుటి 7 :: సంచిక 98 | విజయవాడ, అక్టోబర్ 8, 1966 శనివారం | 6 పేజీలు :: 10 పైసలు

వచ్చే ఎన్నికలలో విజయానికి కాంగ్రెసువాదుల సమైక్యకృషి

మద్రాసులో తనను కలుసుకున్న శ్రీ బ్రహ్మానందరెడ్డికి శ్రీ కామరాజ్ సూచన



"ఇల్లు కాలుతుంటే...."

దేశంలో వివిధ ప్రదేశాలలో దౌర్జన్య చర్యలొకవంక ఉధృతమై పోతుండగా, వాటి మూలకారణాలపై ఢిల్లీలో చర్చలు జరుగుతున్నాయి

రాష్ట్ర రాజకీయ పరిస్థితిపై కాంగ్రెసు అధ్యక్షునికి ముఖ్యమంత్రి వివరణ

మద్రాసు, అక్టోబరు 7—

ప్రదేశ్ కాంగ్రెసు ఎలెక్షన్ కమిటీలో 11వ స్థానం ఎన్నిక అనంతరం రాజకీయ పరిస్థితిని గురించి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్‌ను నేడు కలుసుకొని వివరించినట్టు తెలుస్తున్నది.

త్యాగరాయ నగర్‌లోని కాంగ్రెసు అధ్యక్షుని గృహానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెళ్ళి అయనతో చర్చలు జరిపారు.

వచ్చేఎన్నికలలో కాంగ్రెసు వాదులు సమైక్యంగా వ్యవహరించవలసిన అవసరతను గురించి శ్రీ కామరాజ్ శ్రీ బ్రహ్మానందరెడ్డికి వివరించారు. సమైక్యకృషి ద్వారా విజయాన్ని సాధించడానికి కృషిచేయాలని అయన సూచించారు.

దక్షిణరాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొన డానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడకు వచ్చారు. (యు.ఎన్.ఐ)

ఇండియా కు నేపాల్ బియ్యం

నాల్గువేల టన్నుల కొనుగోలుకు ఢిల్లీ అంగీకారం

కట్మండూ, అక్టోబరు 7—నేపాల్‌నుంచి నాలుగు వేల టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేయడానికి ఇండియా అంగీకరించింది. దాని ధర 50 లక్షల రూపాయలు వుంటుంది.

ఈ మేరకు త్వరలో ఒక ఒప్పందం జరుగుతుంది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వెంట వచ్చిన ఉద్యోగులకు, నేపాల్ ఉద్యోగులకు జరిగిన చర్చల పరికంగా ఈ నిర్ణయం గైకొన్నారు.

ఇండియాలో ఆహారం కొరత దృష్ట్యా వంద టన్నుల బియ్యాన్ని సరఫరా చేయడానికి నేపాల్ తన సంసిద్ధతను తెలియజేసింది.

పంజాబ్ పునర్నిర్మాణంపై రిట్ త్రోసివేత

న్యూఢిల్లీ,అక్టోబర్ 7—పంజాబ్ పునర్నిర్మాణ చట్టం రాజ్యాంగ్ని ఉల్లంఘించిందని పేర్కొంటూ దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను నేడిక్కడ పంజాబ్ కర్ఫ్యూట్ కోర్టు ఫుల్‌బెంచి త్రోసివేసింది.

పిటిషనర్లు శ్రీ మంగళ్‌సింగ్ శ్రీ బల్వంత్‌రాయ్ తయాల్ తరపు న్యాయవాది నోటి మాట ద్వారా సుప్రీం కోర్టును అప్పీలు చేసికొనడానికి అనుమతి కోరగా, విధివిధానపూర్వకంగా విజ్ఞప్తిచేయవిధి తాను అందుకు అనుమతించడంలేదని న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. గ్రోవర్ చెప్పారు.

ఇతర న్యాయమూర్తులు శ్రీ ఎన్. వి. కపూర్‌బండ్, శ్రీ హెచ్. ఆర్. ఖన్నా కూడా న్యాయమూర్తి శ్రీ గ్రోవర్ అభిప్రాయంతో ఏకీభవించారు.

బంగారం కంట్రోల్ ఉత్తర్వు సవరణ

వారం రోజులలో ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 7— ప్రధాని పార్లమెంటులోనే ప్రకటన సవరించి బంగారం కంట్రోలు ఉత్తర్వును సవరిస్తూ నోటిఫికేషన్ జారీచేయాలని స్వర్ణకారుల ప్రతినిధులు కోరారు.

అఖిలభారత స్వర్ణకారుల సంఘం కార్యదర్శి శ్రీ బసంత్‌కుమార్ జోడా నాయకత్వంలో ఒక ప్రతినిధివర్గం విత్త కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ వి.ఆర్. భగత్‌ను కలుసుకొని, బంగారం కంట్రోలు ఉత్తర్వును సవరించవలసినదిగా అభ్యర్థిస్తూ మెమొరాండం సమర్పించారు.

వారం రోజులలో బంగారం కంట్రోల్ సవరణ ఉత్తర్వులు జారీకాగలవని శ్రీ భగత్ హామీ ఇచ్చారు.

డెహ్రాడూన్ కాల్పులపై విచారణ

డెహ్రాడూన్, అక్టోబర్ 7 — పోలీసులు నిన్న ఇక్కడ జరిపిన కాల్పులను గురించి మేజిస్ట్రేట్ దర్యాప్తుకు ఉత్తర్వు జారీచేశారు.

అన్ని విద్యా సంస్థలను మూడు రోజుల పాటు మూసివేశారు.

విద్యార్థులకు, పోలీసులకు జరిగిన సంఘర్షణలో ఒకరు మరణించారు. అనేకమంది పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు.

అగ్రాలో ప్రశాంత పరిస్థితి

అగ్రా, అక్టోబరు 7 — రెండు రోజుల ఉద్రిక్త వాతావరణం, ప్రదర్శనల తరువాత అగ్రా నేడు తిరిగి మామూలు పరిస్థితికి వచ్చినది.

కీలక ప్రాంతాలలో పోలీసు బందోబస్తు వున్నది.

ఇద్దరు ఉపాధ్యాయుల పట్ల పోలీసులు ప్రవర్తించిన పైశాచిని నిరసిస్తూ విక్టోరియా కళాశాల ప్రిన్సిపాల్ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు.

న్యాయశాఖలో భాగంగా శ్రీ బాబు విద్యా హిస్తున్న శ్రీ జగన్నాథ దేవాలయ పరిపాలన వ్యవహారాలు కూడ ముఖ్యమంత్రి స్వీకరించారు.

డాక్టర్ జాకిర్‌హుస్సేన్

బ్యాంకాక్ పయనం

న్యూఢిల్లీ, అక్టోబరు 7 — ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్ ఆగ్నేయ ఆసియారోగ్యాంపాటు మహాద్వీప పర్యటన జరిపేటిమిత్తం నేటి ఉదయం ఇక్కడినుంచి బయలుదేరి బ్యాంకాక్ వెళ్ళారు.

డాక్టరు జాకిర్‌హుస్సేన్ థాయిలెండు, కంబోడియా, సింగపూర్, మలేషియాలను సందర్శిస్తారు.

ఆయనకు పాలం విమానాశ్రయంలో న్యాయశాఖ మంత్రి శ్రీ జి. ఎస్. పాఠక్, మరికొందరు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, దౌత్య ప్రతినిధులు వీడ్కోలు చెప్పారు.

కలకత్తా రాక

కలకత్తా, అక్టోబరు 7— ఉపరాష్ట్రపతి డాక్టరు జాకిర్ హుస్సేన్ ఢిల్లీనుంచి బ్యాంగ్‌కాక్ వెడుతూ నేడు విమానంలో ఇక్కడకు వచ్చారు.

ఆయనకు డమడం విమానాశ్రయంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ ఎం. ఎం. బసు స్వాగతం చెప్పారు.

డాక్టర్ హుస్సేన్ రేపు వుదయం బ్యాంకాక్ వెడతారు.

ఫిరోజాబాద్‌లో పోలీసు కాల్పులు

—ఒకని మృతి

ఆగ్రా, అక్టోబరు 7—

ఫిరోజాబాద్‌లో నేడు దౌర్జన్య చర్యలకు దిగిన విద్యార్థుల గుంపుపై పోలీసులు కాల్పులు జరిపారు.

ఈ కాల్పులలో ఒక వ్యక్తి మరణించాడు. అయితే అతడు విద్యార్థి కాడు.

పట్టణంలో 24 గంటలపాటు కర్ఫ్యూ విధించారు.

ఆగ్రా జిల్లా మేజిస్ట్రేటు, ఒక సీనియర్ పోలీసు సూపరింటెండెంటు ఈవార్త తెలియగానే ఫిరోజాబాద్ వెళ్ళారు.

బీహార్‌లో ప్రశాంత పరిస్థితి

పాట్నా, అక్టోబర్ 7 — ఇటీవల సమస్తిపూర్‌లో పోలీసుకాల్పుల అనంతరం చెలరేగిన విద్యార్థుల ఆందోళన వన్నగిల్లు మాదిరిగా నేడు కానవస్తున్నాయి.

నేటి మధ్యాహ్నం వరకు మొత్తం రాష్ట్రంలో పరిస్థితి ప్రశాంతంగా వున్నది. అయితే విస్తృత వాయువు ప్రవహించివుంది. హజారిబాగ్‌లో ఉద్రిక్త వాతావరణం వున్నట్లు తెలుస్తున్నది.

"ముఖ్యమంత్రి సీటులో అన్యులు వుండవచ్చునా?"

భువనేశ్వర్, అక్టోబర్ 7— ముఖ్యమంత్రి ఆదేశంనుంచి కళాశాలకు మాకే ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ విచేరించడానికి విష్ణు ప్రయత్నించినా, ఒరిస్సా అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుల పెద్ద గందరగోళం చేశారు.

ప్రతిపక్షంవారి కాంగ్రెసు సభ్యులు అమోదించారు. శ్రీ బిజూ పట్నాయక్‌ను ముఖ్యమంత్రి సీటునుంచి వైదొలగి, తన సీటుకు వచ్చి విచేరించవలసినదిగా కళాశాల అడేశారు.

అధికారపక్షంవారి పీఠంలో ఏ అసెంబ్లీ సంబంధి అయినా తాను కూర్చొనవచ్చునని శ్రీ పట్నాయక్ వాదించారు. సభాధ్యక్షుడు ఆ వాదనను త్రోసిపుచ్చారు.

రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు వైద్యకళాశాలలలో రిజర్వేషన్‌లు రద్దు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 7—

రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలలో వెనుకబడిన తరగతులకు ఇటీవల సమకూర్చబడిన 20 శాతం రిజర్వేషన్లను రద్దుచేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు తీర్పు ఇచ్చింది.

చీఫ్ జస్టిస్ శ్రీ ఏ. జగన్మోహనరెడ్డి, జస్టిస్ జి. వేంకటేశంతో ఈ డివిజన్ బెంచిలో వున్నారు.

వెనుకబడిన తరగతులవారికి రిజర్వేషన్లను రద్దుచేసినందున సీట్లు రిజర్వు చేయబడిన అభ్యర్థుల దరఖాస్తులను రూల్స్ ప్రకారం పరిశీలించాలని న్యాయమూర్తులు ఆదేశించారు.

అయితే ఇతర రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమైనవి కాదని, న్యాయసమ్మతం కానివి కాదని కూడా డివిజన్ బెంచి తీర్పుచెప్పింది.

ప్రెసిడెంట్లు, స్కూల్స్, గైడ్స్‌కు సంబంధించి వర్షికెట్లు సమర్పణ విషయంలో విచారణలను పరిరక్షణ చేయవలసినదిగా రాష్ట్రప్రభుత్వాన్ని హైకోర్టు డివిజన్ బెంచి ఆదేశించింది.

1963 సంవత్సరంలో ప్రచురించబడిన వెనుకబడిన తరగతుల జాబితాను గురించిన జి.ఓ.ను హైకోర్టు రద్దుచేసిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 112 వెనుకబడిన తరగతులతో పేర్కొంటూ జాబితాను ప్రచురించింది. ఈ జాబితానే నేడు హైకోర్టు రద్దు చేసింది.

ఈ విషయమై డివిజన్ బెంచి ఇచ్చిన 111 పేజీల తీర్పులో, ప్రస్తుతం కొట్టివేసిన జాబితా, ఆ సమయంలో వున్న పరిస్థితిలో ఎట్టి మార్పులు తీసుకొనిన లేదని పేర్కొన్నారు.

ఈ సంవత్సరం ప్రభుత్వం తయారుచేసిన జాబితాలోవున్న వెనుకబడిన తరగతుల జనాభా గురించిగాని, వాటి ఆర్థిక పరిస్థితులు, సాంఘిక, ఆర్థికాంశాల సంబంధిత సమాచారాన్ని గాని, వివరాలనుగాని సమీకరించడానికి ఒకవ్యక్తిగాని లేదా కమిషన్‌నుగాని నియమించడం జరగలేదు. అవలు ఆ విషయంలో ఎట్టి ప్రయత్నం కూడా చేయడం జరగనందున ఆ జి.ఓ.ను కొట్టివేయడం జరిగింది. జనాభాలెక్కలనుంచి పైన సమాచారాన్ని సేకరించడం సులభ సాధ్యం కాదని, అందువల్ల అర్టికల్ 15 (4) క్రింద వెనుకబడిన తరగతుల జాబితాను తయారుచేయడంలో జనాభాలెక్కల వివరాలు సక్రమమైన కారణాలు కావు. రాష్ట్రానికి అవసరమైన పక్షంలో ఈ సమాచారాన్ని సేకరించవచ్చు. అయితే అది ఏ విధంగా సేకరించాలా అన్నది సూచించడం డివిజన్ బెంచికి సంబంధించినది కాదు. అయితే రాజ్యాంగంలోని 15 (4) అర్టికల్ క్రింద జాబితాను నిర్వహించాలంటే ఎంతటి అసౌకర్యమైనను, కష్టనష్టాలొచ్చి వెనుకబడిన జనాలపైన ఉదహరించిన వివరాలను సేకరించవలసి వుంటుంది."

"మొదటి జాబితా కేవలం కులం ప్రాతిపదికపై తయారుచేయబడినందున ఆ జి.ఓ.ను కొట్టివేయడం జరిగింది. ఆంధ్ర, తెలంగాణాలలోవున్న కులాల ప్రాతిపదికపై రెండవ జాబితాకూడా తయారు చేసినందువల్ల తిరిగి ఇదే అభ్యంతరంపై రెండవ జాబితాకూడా కొట్టివేయడమైనది" అని డివిజన్ బెంచి తన తీర్పులో పేర్కొన్నది.

వెనుకబడిన తరగతులకు ఆంధ్ర

(మిగతా 4 వ పేజీలో)

దక్షిణాదిలో ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక ఆహార మండలం

—ముఖ్యమంత్రుల నిర్ణయం

మద్రాసు, అక్టోబర్ 7 —

ప్రతి రాష్ట్రాన్ని ఒక ఆహార మండలంగా వుంచే ప్రస్తుత విధానాన్ని యథాతథంగా వుంచాలని ఆంధ్ర, మద్రాసు, మైసూరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం నేడు ఏకగ్రీవంగా నిర్ణయించింది.

కేరళ గవర్నరు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రానున్న సంవత్సరాలకు ఆహారవిధానం గురించి చర్చించడానికి కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఆహారం విధానంపై స్థూలంగా చర్చించినట్లు సమావేశం ముగిసిన పిదప పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

దేశంలో ఆహారపరిస్థితి అభివృద్ధికి వున్న అవకాశాలనుకూడా సమావేశంలో చర్చించారు.

ప్రస్తుత పరిస్థితిలో దక్షిణ మండలంలోని రాష్ట్రాలు బయట నుంచి ఎట్టి సహాయాన్ని ఆశించకుండా తమ రాష్ట్రంలో నిత్యం పరిస్థితిని సక్రమంగా నిర్వహించుకొనవలసి వుంటుందని ఆయన చెప్పారు.

ఒరిస్సా మంత్రుల పోర్టు ఫోలియోలలో కొత్త మార్పు

భువనేశ్వర్, అక్టోబర్ 7— ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పదాన్ త్రిపాఠీ మంత్రుల పోర్టుఫోలియోలలో తిరిగి మార్పులు చేశారు. ఆయన పరిశ్రమల పోర్టుఫోలియోను ప్రస్తుతం న్యాయ, పట్టణాభివృద్ధి శాఖలను నిర్వహిస్తున్న శ్రీ బనవారి బాబుకు అప్పగించారు.

ఇప్పటివరకు ప్రజారోగ్యశాఖ, పర్యాటకశాఖలో భాగంగా వున్నది. ఆ శాఖను శ్రీ త్రిపాఠి నిర్వహిస్తున్నారు. తన శాఖను ఇప్పుడు పట్టణాభివృద్ధి శాఖలో విలీనం చేశారు.

సువాసనను, తాజాదనాన్ని పూర్తిగా కొని వచ్చుటకు, మీ సంతృప్తి కొరకు మేలైన వర్జీనియా పొగాకులు నిపుణతతో మిశ్రమించబడినవి.

చిట్టచివరి వరకూ మంచిది!

గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.

1966 అక్టోబర్ 8 శనివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
భాద్రపద బహుళ అష్టమి
అష్టమి: ఉ॥ 8.05 నవమి: తె॥ 4.23
పునర్వసు: సా॥ 5.16
శేషవర్జ్యం: ఉ॥ 7.08 — వరకు
.. రా॥ 12.51 నుంచి 2.22 ..
1966 అక్టోబర్ 9 ఆదివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
భాద్రపద బహుళ దశమి
దశమి: రా॥ 3.06 పుష్యమి: సా॥ 4.00
వర్జ్యం: తె॥ 3.48 నుంచి 5.16 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

రాష్ట్ర చతుర్థ ప్రణాళిక

మిగతా అన్ని విషయాలలోవలెనే చతుర్థ ప్రణాళిక పెట్టుబడిపద్దుకూడా ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం చిన్నచూపు ప్రసరిస్తున్నదా?

మొదట రాష్ట్ర ప్రణాళిక అంచనాలను సిద్ధంచేసినప్పుడు 775 కోట్ల రూపాయల పెట్టుబడిని నిర్ణయించారు. ఇందులో 75 కోట్లు నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులకు సంబంధించినది. ఇప్పుడు మొత్తం జాతీయ ప్రణాళిక అంచనాలనే తగ్గించినందున రాష్ట్ర ప్రణాళికనుకూడా తగ్గించక తప్పదు. అయితే, ఎంతకు తగ్గిస్తారన్నదే ప్రశ్న. పై రెండు భారీ ప్రాజెక్టులకుపోను, కొన్ని వార్తలు సూచిస్తున్నట్టు, 560 కోట్లయినా వుంటుందా, 500 కోట్లకు దిగిపోతుందా?

చతుర్థ ప్రణాళికకు కేవలం 140 కోట్ల రూపాయలను సేకరించగలనని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. అందుచేత, మిగతా ధనాన్ని ఏ మేరకు కేంద్రం సహాయం చేయగలదనే దానిపై మొత్తం పెట్టుబడి ఆధారపడి వుంటుంది.

తృతీయ ప్రణాళికకు నూటికి 83 వంతుల వరకు కేంద్రం రాష్ట్రానికి సహాయం చేసింది. ఈసారి నూటికి 80 వంతులవరకు సహాయం చేయవలసిందిగా రాష్ట్రం మొదట కోరింది. ఈమేరకు కాకపోయినా, కనీసం తృతీయ ప్రణాళికలోకంటె హెచ్చుగానైనా కేంద్రం సహాయం చేస్తుందా? లేక ఇంకా తగ్గించివేస్తుందా? ఈ రెండవదే నిజం కాగలదేమోనని అనుమానించడానికి అవకాశం లేకపోలేదు.

చతుర్థ ప్రణాళికలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి, ఇరిగేషన్‌కు, అంతకంటె ముఖ్యంగా విద్యుచ్ఛక్తికి హెచ్చు ప్రాధాన్యమిచ్చి పెట్టుబడుల అంచనాలు వేసింది. ఇవి తగ్గిపోవడానికి ఎట్టి పరిస్థితులలోను వీలులేదు. అయినప్పుడు, మిగతా కార్యక్రమాలకు— పరిశ్రమలు, విద్య, వైద్యంవంటి వాటికి— మిగిలేది ఏమాత్రం వుంటుంది?

కనుకనే, రాష్ట్ర ప్రణాళికలో కేంద్రం వాటా ఇదివరకటికంటె హెచ్చుగా వుండేట్టు మనం చూసుకోవలసివుంది. రేపు 11వ తేదీన సమావేశం కానున్న రాష్ట్ర ప్రణాళిక సలహా సంఘం చేయనున్న నిర్ణయాలపైనే ఇది పూర్తిగా ఆధారపడిలేదు. ఆ తర్వాత జాతీయ ప్రణాళికా సంఘంతో రాష్ట్ర ప్రభుత్వం జరుపనున్న చర్చలపై, కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాగల ఒత్తిడిపై, మనం నచ్చదెప్పగలగడంపైకూడా ఆధారపడి వుంది.

వియత్నాంపై కొత్త పథకం

తిరిగి వియత్నాంలో శాంతి సాధనకు రాజకీయ కృషి ప్రారంభమైంది. సమితి ప్రధాన కార్యదర్శి ఊథాంట్ అమెరికన్, దక్షిణ వియత్నాం విదేశాంగ మంత్రులతో చర్చలు జరుపుతున్నట్టు వార్తలు వచ్చాయి.

ఇప్పుడు బ్రిటిష్ విదేశాంగ మంత్రి జార్జి బ్రౌన్ సరికొత్త పథకం ఒక దాన్ని తయారు చేశారు. దీన్ని వెంటనే రష్యా తిరస్కరించడం కూడా జరిగిపోయింది. అయినప్పటికీ, ఈ పథకాన్ని ఇంతటితో విడిచిపెట్టబోవడంలేదని, దాన్ని రష్యా అంగీకరించే స్థితికి వచ్చేవరకు దాన్ని పునరుద్ఘాటిస్తూనే వుంటానని జార్జి బ్రౌన్ ప్రకటించారు.

బ్రిటిష్ పథకంపట్ల అమెరికా హర్షం వెలిబుచ్చింది. రష్యా తిరస్కరించడానికి ఇదే కారణం అవునో కాదో తెలియదుగాని, మొత్తంపై అమెరికా ఇంతకాలంగా చేస్తూ వచ్చిన ప్రతిపాదనలకు, దీనికి పెద్దగా తేడా లేదు. ఉత్తర వియత్నాంపై అమెరికా తన దాడులను విరమించాలని బ్రిటన్ కోరుతున్న మాట నిజమేగాని, దానికి షరతుగా జెనీవా మహాసభకు అవతలిపక్షం అంగీకరించాలని సూచిస్తున్నది. అంతేకాదు; జెనీవా మహాసభ విఫలమయ్యే పక్షంలో విమానాల దాడులను పునఃప్రారంభించే హక్కు అమెరికాకు వుంటుందని బ్రిటన్ పట్ట్రాత్ర పథకంలో ఒక షరతు వున్నది.

ఇన్ని షరతు లుండగా, ఈ పథకాన్ని అంగీకరించడం సాధ్యం కాదని రష్యా వెంటనే తిరస్కరించడంలో ఆశ్చర్యంలేదు. బేషరతుగా చర్చలు ప్రారంభం కావాలనడమే ఒక షరతుగా అమెరికా చేసిన ప్రతిపాదనల వలెనే ఇదికూడా వృథా కావచ్చు.

ఉత్తర వియత్నాంకూడా ఎట్టి శాంతి ప్రతిపాదనను అంగీకరించే మానసిక స్థితిలో లేదు. అంతిమ విజయం తనదేననే ధీమాతో అది పోరాడుతున్నది. ఇక రష్యా కానీ ఏ ప్రతిపాదనను అంగీకరించినా, కాను అమెరికాతో లాలూచీ పడుతున్నట్టు చైనా దుష్ప్రచారం ప్రారంభించగలదనే భయంతో వ్యవహరిస్తున్నది. ఉత్తర వియత్నాంకు ఇతోధికసహాయంచేయడానికి అది సంసిద్ధతను వెల్లడించడం ఇందుకే కావచ్చు. పోతే, అమెరికన్ వైఖరి వచ్చే నెలలో జరుగనున్న కాంగ్రెసు ఎన్నికలదృష్ట్యా ప్రతిష్టంభనలో పడింది. ఇన్ని విరుద్ధ ధోరణులమధ్య వియత్నాంలో శాంతి అవకాశాలు దూరమైపోతూ, యుద్ధ విస్తరణ ప్రమాదం స్నిహిత మవుతున్నది.

అసలు కారణం?

పెళ్ళి అయిన కొత్తలో పెళ్ళాం మాట మగనికి బాగానే వినబడుతుంది. ఆ రోజులలో ఆమె పలుకు కలకండ పలుకులా, ఆమె కంఠం కలకంఠలా మధురంగా వుంటుంది. భర్త భార్య అడుగులకు మడుగు లొత్తుతాడు. కొంగు పట్టుకుని కూడా కూడా తిరుగుతాడు. లేకపోతే, పెళ్ళామే మగడిని కొంగున ముడి వేసుకుని చెంగుచెంగున తిరుగుతుంది. బజారు నుంచి పువ్వులో, కూరలో కేవడం తగ్గిర నుంచి సమస్త విషయాలలో జవరాలి మాట జవదాటకుండా మగడు తిరుగుతాడు.

కాని, వయసు పైబడుతున్నకొద్దీ, మనసు మారిపోతుంది. భార్య మాటలు భారంగా తోస్తాయి. పదిసార్లకి ఒకసారి వలుకుతాడు. ఇల్లాలు ఏది చెప్పినా కామరాజుగారి "పార్కులాం" పాలిసీతో తప్పుకు పోతాడు. పువ్వుల సంగతి దేవు డెరుగును, అసలు ఇంట్లోవారు పస్తున్నారో, చస్తున్నారోకూడా పట్టించుకోడు.

కనీసం ఇది కలకాలంగా ప్రతి ఇల్లాలు చేస్తూ వస్తున్న ఫిర్యాదు. మగనికి బొత్తిగా నిర్లక్ష్యం బలిసిపోయిందని, చెప్పిన మాట వినిపించుకోవడం మానివేశాడని భార్యలు ఇంత కాలంగా అభాండాలు వేస్తున్నారు. భర్తలు కనుక భరిస్తూ వచ్చారు మగవాళ్ళు.

కాని, ఇది నిజం కాదట. భార్యల మాటలు వినబడకపోవడానికి శాస్త్రీయమైన కారణం వుందట. "ఇదుగో మీమ్మల్నే! చెముడా?" అని మన సంసారాలలో తరచుగా వినబడేమాట. సజంగానే వయసు పైబడుతున్న మగవారికి ఒకరకం చెవుడు వస్తుందట. వారికి హెచ్చు స్థాయిలో శబ్దాలు వినబడవట. మరి, సాధారణంగా భార్యల గొంతులు తారస్థాయిలోనే వుంటాయి కదండీ. అందుకని భార్య మాట వినబడదన్న మాట. ఈ సంగతి ఒక అమెరికన్ డాక్టరు పరిశోధించి కనుక్కున్నాడు.

అందుచేత, భార్యలు ఒక పనిచేస్తే మంచిది. నెమ్మదిగా బ్రతిమాలుతున్న ధోరణిలో "కాస్త కూరలు తెచ్చిపెడతారా?" అని అడగాలి. అప్పుడు భర్తకు చక్కగా వినబడుతుంది. "ఆహా! ఏమా అడకువ! ఏమా వినయం!" అని సంతోషించి బజారుకు పరిగెడతాడు.

ఇంతకీ ప్రపంచంలో సగం కష్టాలకి, కలహాలకి కారణం అవతలివాళ్ళకి ఏ స్థాయిలో, ఎలా చెబితే వినబడుతుందో తెలుసుకోలేక పోవడమే కదండీ!

ఢిల్లీ, మనిలా శిఖరాగ్ర సభలు: ప్రపంచ శాంతికి అవి చేసే దోహదం

మనిలా సమావేశంలో పాల్గొనవున్న ప్రెసిడెంట్ జాన్సన్

త్వరలో రెండు రకాల "శిఖరాగ్ర సభలు" జరగనున్నాయి. ఇండియా, అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియాల ప్రభుత్వ నాయకుల సమావేశాన్ని కేవలం శిఖరాగ్రసభ అనడానికి వీలులేదు. అది ఒకే విషయంగా ఆలోచించే ముగ్గురు ప్రభుత్వాధినేతల సమావేశం.

ఇక రెండవ శిఖరాగ్రసభ మనిలాలో జరుగనున్న ఏడు ఆసియా రాజ్యాధినేతల సమావేశం. వియత్నామ్ సమస్యా పరిష్కారానికి మార్గాలను అన్వేషించడం, ప్రాంతీయ ఆర్థిక, రాజకీయ అభివృద్ధిని సాధించడం దీని పని.

ఈ రెండు సభలమధ్య వున్నంత వ్యత్యాసం ఏ రెండు సభల మధ్య వుండదేమో! ఈ రెండింటిలో ఆసియన్‌కు ఏది ముఖ్యం? అమెరికా మద్దతుతో జరుగనున్న మనిలా సమావేశం ఆసియన్‌లో విశ్వాసాన్ని పెంపొందింపగలదని భావించలేము. ఆ సమావేశం వియత్నామ్ సమస్యా పరిష్కారానికి సముచితమైన ప్రతిపాదనలు చేయగలగడంకూడా కష్టమే. కనుక, ఆసియా, ఆఫ్రికా ప్రజల ఆకాంక్షకనుగుణమైన ప్రతిపాదనలను చేయడంకంటె ఈ సమావేశం వియత్నామ్‌లో అమెరికా చర్యలపై ఆమోదముద్ర వేయడానికే హెచ్చుగా అవకాశాలున్నాయి. కాగా, ఒక ఆసియా సమస్యను ఆసియా పద్ధతిలో పరిష్కరించనప్పుడు ఫిలిప్పీన్స్‌గాని, థాయిలాండ్‌గాని ప్రగల్భాలు పలికితే, అది కేవలం ఆర్భాటమే తప్ప అన్యం కాదు.

ఈ విషయమై ఒక ఉన్నత ఆసియన్ దౌత్యవేత్త నన్నడుగు ఇలా అన్నాడు:

"కమ్యూనిస్టు ప్రపంచం ఆమోదించగల ప్రతిపాదనలను అమెరికా అనుకూలమైన ఏడు ఆసియా రాజ్యాలు కలిసి చేయగలగడం చాలా కష్టమైన విషయం. ఇక, వాటిని వైనా ఆమోదించడమనే ప్రశ్నేలేదు."

మనిలా శిఖరాగ్రసభలోని మరొక గమనార్హ విషయమేమంటే, దానికి ప్రెసిడెంట్ జాన్సన్ కోరరు కావందడం. మరి, ఈ సమావేశంవల్ల అమెరికాకు మరింత అనుకూలత వున్నదో దీన్నిబట్టి బోధపడుతున్నది కదా! అయన ప్రసంగంలో వియత్నామ్‌లో అమెరికా చర్యలను ఆమోదించవలసిందిగా ఈ ఆసియా రాజ్యాలను కోరగలరని వేరే చెప్పనక్కరలేదు.

ఆసియా రాజ్యాలు అమెరికా ఆర్థిక సహాయాన్ని పొందుతున్నవి కాబట్టి, వియత్నాంలో దాని చర్యలను అవి ఆమోదించాలని కోరడం వాస్తవిక దృక్పథం కాకపోవచ్చు. వియత్నాం అడవులలో

ప్రధాని ఇందిరా గాంధి

అమెరికా రక్షిస్తున్నది మీ స్వాతంత్ర్యాన్ని అని వాషింగ్టన్‌నుంచి తరచుగా వినవచ్చే ఉద్బోధలను విని విని భారతీయులకు విసుగెత్తిపోయింది.

కనుక, అసలు విషయ మేమంటే, మనిలాలో జరుగనున్న సమావేశం వియత్నామ్‌లో యుద్ధవ్యూహాన్ని రచించడానికే వుద్దేశించబడింది. కాగా, ఆసియా రాజ్యాల మనోభావాలు ఎలా వున్నవో తెలుసుకోవడానికే తాము అక్కడ శాంతి ప్రతిపాదన చేయబోతున్నట్టు అమెరికా చెబుతున్నది.

ఢిల్లీ శిఖరాగ్ర సభ

పోతే, అక్టోబర్ 21వ తేదీన ఢిల్లీలో జరుగనున్న ఇండియా, అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా

ప్రెసిడెంట్ నాసర్

ప్రెసిడెంట్ టిటో

అతిథేతల సమావేశం అగ్రరాజ్యాలకు సంతృప్తి కలిగించే పరిణామం పొందలేకపోవచ్చు గాని, అది ప్రపంచానికి వుద్దేశించబడిన సమావేశం మాత్రం కాదు. ఈ సమావేశం ఆఫ్రో ఆసియా విషయంలో ఢిల్లీ వాస్తవిక దృక్పథాన్ని అవలంబిస్తున్నదని చెప్పాలి. ఈ సమావేశం ప్రాధాన్యాన్ని అధికంగా అంచనా వేయడంగాని, తక్కువగా అంచనావేయడంగాని తగదని ప్రధాని ఇందిరాగాంధి అన్న మాటలు అక్షరాల నిజం. పరస్పరం అభిప్రాయాలు తెలుసుకోవడానికి ప్రభుత్వాధినేతలు అప్పుడప్పుడు కలుసుకోవడం సహజమే. అయితే ఈ సమావేశానికి జరుగుతున్న హడావుడిని చూస్తే, ఏదో పెద్ద ఫలితం లభించనట్టు కొందరు ఆశించడం సహజమే. ఈ మూడు రాజ్యాల చర్చలు ప్రపంచానికి సంతృప్తి కలిగించగలవనంతలో సందేహంలేదు. ప్రభుత్వాధినేతలు అప్పుడప్పుడు కలుసుకుని, ఇలాంటి చర్చలు జరుపుకోవడం సమంజసమే. అయితే, ఇలాంటి చర్చలవల్ల ఫలితాలు కలగాలంటే సరితగా కృషి అవసరం.

ఆఫ్రో-ఆసియా రాజ్యాలకు, ఇతర తటస్థ రాజ్యాలకు ఆమోదయోగ్యం కాగల విధానాన్ని రూపొందించడానికి కొన్ని సంవత్సరాలుగా క్రమంగా జరిపిన రాజ్యాల ప్రయత్నిస్తున్నాయి. సమితిలోని ఈ దేశాలకు చెందిన ప్రతినిధివర్గాలు కూడా ఇందు నిమిత్తం ప్రయత్నిస్తున్నాయి. అయితే, పరిమితమైన ఈ లక్ష్యాన్ని అధిగమించి, అలీనతత్వ శాశ్వతత్వాన్ని సాధించడానికి మరింతగా కృషి అవసరం.

ఢిల్లీ సమావేశాన్ని అమెరికన్లు, రష్యన్లు కూడా చాలా జాగరూకతతో గమనిస్తూ వుంటారనే వేరే చెప్పనక్కరలేదు. రైనా సంగతి వేరేవారి.

కాబట్టి, మనిలా సమావేశంకంటె ఢిల్లీ సమావేశం శాంతి సాధనకు వరైన మార్గాలను సూచించగలగాలి. అంతేకాని, వట్టి సదాశయాలవల్ల ఆశించిన ఫలితం లభించదు. అందుకల్లా, దాన్ని ఫలవంతం చేయడానికి, పాటించేవారికి గందరగోళంమాత్రమే కలుగుతుంది. (సమీక్ష)

గాంధీ, లాల్ బహదూర్ ల సామ్యం

దేశసేవకు, ప్రజాసేవకు అంకితమయిన మహామనీషి, అత్యంత శాంతిశీలురు లాల్‌బహదూర్ శాస్త్రి, తాష్కెంట్ నగరంలో, 1965 జనవరి 11వ తేదీన కాలధర్మం చెందారు. తమ జీవితంలో చిరస్మరణీయ మనదగిన ఘట్టంలో, ఒక ఉచ్ఛస్థితిలో ఆయన కాలధర్మం కన్నుమూశారు.

ప్రధాన మంత్రిగా పదవి స్వీకరించిన కొత్తలో భారత-పాకిస్తాన్ దేశాల దీర్ఘకాలంగా పరిష్కారమవుతున్న సంగతి ప్రస్తావిస్తూ ఆయన, ఈ దోరణిని మార్చివేయాలి మనం అన్నారు. తాష్కెంట్‌లో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌ను కలుసుకుని చర్చలు జరపవలసిందిగా సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్ వంటిన అభ్యర్థనాన్ని ఆమోదించి అక్కడికి వెళ్ళారు. చరిత్రాత్మకమైన తాష్కెంట్ ఒప్పందంపైన సంతకం చేశారు.

హృదయ పరివర్తన కోసం ఉద్బోధ

తాష్కెంట్ ప్రకటన కేవలం ముఖ్యమయిన ఒక పత్రం మాత్రమే కాదు. శ్రీ లాల్‌బహదూర్ ఒప్పుకు, మనుషులలో హృదయ పరివర్తన జరగాలంటూ మెలుబెట్టే ఆకాంక్షకు ఉద్బోధ కూడా.

తమ ఉపదేశాల ప్రజలమధ్య సౌమనస్యాన్ని, స్నేహ సంబంధాలను పెంపొందించే నిమిత్తం మామూలు స్థితిగతులను, శాంతియుత వాతావరణాన్ని తిరిగి నెలకొల్పగలమంటూ, భారత, పాకిస్తాన్‌లు ఈ ఒప్పందంలో తమ దృఢసంకల్పాన్ని వ్యక్తపరాయి. బలప్రయోగానికి పూనుకోబోవనీ, తమ మధ్యగల వివాదాలను నేటికైనా శాంతియుత పద్ధతుల కనుగుణంగానే పరిష్కరించుకోగలమని స్పష్టపరిచాయి.

సంవర్షణ రోజులలో తమ మనసును పెల్లుబించుకున్న శ్రీ లాల్‌బహదూర్, శాంతి సాధనకుగా ఇంకా హెచ్చు మనసుతో తాష్కెంట్‌లో విరాజిల్లుతున్నారు. ఆయన ప్రధానంగా ప్రజల మనిషి. ప్రజల కష్టసుఖాలను, ఆశలు ఆశయాలను బాగా ఆకళింపు చేసుకొన్న వ్యక్తి. ఆయన అస్తమించడంతో దేశం గొప్ప స్వాతంత్ర్య సమర యోధుణ్ణి కోల్పోయింది.

దేశ స్వాతంత్ర్యానికి, ప్రాదేశిక సమగ్రతకు హానికలిగే ప్రమాదం ఏర్పడినప్పుడు, మనం నిర్వర్తించదగిన ధర్మం ఒకటే. మాతృదేశంపట్ల భక్తి విశ్వాసాలకే అత్యధిక ప్రాధాన్యతనిచ్చి, సర్వశక్తి పాటవాలనూ వినియోగించి కూడదనుకొని, ఎదురైన సవాలును ఎదుర్కొనడం - అన్నారు శ్రీ శాస్త్రి.

గాంధీజీని స్ఫురింపచేసే ఏకాదశవ్రత

మహాత్మాగాంధీ 35వ జన్మదినోత్సవం నాడు, అనగా అక్టోబరు రెండవ తేదీన, 1904లో జొహెన్‌బర్గ్‌లో శ్రీ లాల్ బహదూర్, మహాత్ముడిలో ప్రసన్నమయ్యే విధంగా వ్రతం, అన్న నైవేద్యాన్ని ఉదాత్తపరిచి పుణికి పుచ్చుకున్నారు. ఇదంతా క్లిష్టమైన సమస్యలను సహితం, సమత దూషణకే నిక్కచ్చిగా పరిష్కరించగల ఆయన దీక్షకి చరిత్రాత్మక ప్రాధాన్యతగల అనేక సందర్భాలలో వెల్లడి అయింది.

మనిషి అర్భకుడే అయినా, ఆయనలో శక్తి అపరిమితం. పట్టుమోస్తరు వ్యక్తిగా, ఉక్కువలె కఠినంగాను కూడా ఉండగలిగేవారు శ్రీ లాల్ బహదూర్. ఆయన చిత్తశుద్ధి, సమత, ప్రసంగంలో ఎందరో రాజకీయజ్ఞుల ప్రశంసలు పొందుకున్నాయి. ఏ విషయాన్ని అయినా ఆయన సత్యమయినదా కాదా అని తూచేవారే కాని అది ప్రాచ్యదేశాలకు చెందినదా, పాశ్చాత్య దేశాలదా అనికాదు. అంతర్జాతీయరంగంలో జవహర్‌లాల్ నెహ్రూ మార్గాన్ను, శాస్త్రిగారు అదే విధానాన్నే అనుసరించారు. సామ్రాజ్యవాద కర్మాలకు ఎక్కడ పోటు జరిగినదానిని బలపరిచేవారు.

దేశ అంతరంగిక వ్యవహారాలలో వ్యయంపోవడమే మాత్రానికి ప్రాధాన్యం చూపేవారు శ్రీ లాల్‌బహదూర్. మనిషిగా పాదవనంపత్తిని నీలంయినంతగా వ్యయోగ పడకుండనే శక్తికి, మనకు లేనిదేమి, పొందలేనిదేమి, అవసరం లేకుండానే వస్తువులకోసగల వైరాగ్యానికి, ఈ మాత్రం చక్కనివని ఆయన భావించేవారు. స్వయం పోషకత్వాన్ని సాధించడానికి, అర్థికవృద్ధి అత్యవసరమన్న ఉద్దేశంతో నాల్గవ ప్రణాళికలో వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యం చూపేవారు.

ఆయన ప్రధాన మంత్రిగా నున్న 18 నెలల కాలం, దేశ చరిత్రలో అసమాన్యుడైన ఒక సామాన్య వ్యక్తి హయాంగా చిరస్థాయిగా నిలిచి పోగలదు.

పెత్తందారు

"ఇంటగెలిచి...."

జనవాక్కులు

జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం

ఎన్నికలలో పోటీ చేయడానికి కాంగ్రెసు టికెట్లను కోరితే ఇటీవలలో ఏ, బీ, సీ వారికి దరఖాస్తు రుసుంగా వంద రూపాయలు చెల్లిస్తే వరిపోయేది. అది కూడా సెక్టరువారి అభ్యర్థులకు వాపస్ చేసేవారు. ఆ ఆచారాన్ని అమలు జరపకుండా మానివేశారు. ఇప్పుడు కాంగ్రెసు టికెట్ కోరేవారు వారి సెక్టర్ వర్చినా, రాకపోయినా ఎం. ఎల్. ఏ. అయితే రు 1,250లు, ఎం. పీ. అయితే రు 2,500లు చెల్లించాలి. ఇది చాలా అన్యాయం. ఇందువల్ల ధనికులకు మాత్రమే కాంగ్రెసులోనూ, ప్రభుత్వంలోనూ కాపు వున్నట్టు. ఇతర ఆర్థిక స్తోమతు లేని కాంగ్రెసు కార్యకర్తలుగాని, స్వాతంత్ర్య సమరయోధులుగాని కాంగ్రెసు టికెట్లకు కోరే అవకాశం లేనట్టు అయినది.

కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం విషయంలో అనేక త్యాగాలు చేసిన, ఆర్థిక స్తోమతు లేని స్వాతంత్ర్య సమరయోధులకు, సామాన్య కాంగ్రెసు కార్యకర్తలకు ఎన్నికల కమిటీవారు పెట్టిన "ఆర్థిక అడ్డు" కోసమేనని వినికిడి. వల్లను తమ ఇష్టం వచ్చిన దనికులకు కట్టబెట్టుకొనడానికి దానిని ఉపయోగించుకొంటున్నారు.

తమ ఈ నిర్ణయాన్ని కాంగ్రెసు ఎన్నికల కమిటీవారు సమర్థించి వెంటనే ఆర్థిక స్తోమతలేని స్వాతంత్ర్య సమరయోధులకు, కాంగ్రెసు కార్యకర్తలకు హెచ్చు అవకాశాలు కలిగించగలరని ఆశిస్తున్నాము. లేకుంటే కాంగ్రెసు ముద్రతో తాము నంపే అభ్యర్థులను సామాన్య ప్రజానీకంగాని, కాంగ్రెసు కార్యకర్తలు కాని, ఓటరు మహాశయులుగాని బలపరచక రాష్ట్రంలోను, కేంద్రంలోను కాంగ్రెసు బలం తగ్గిపోగల అవకాశం హెచ్చు కాగలదని విజ్ఞప్తి చేస్తున్నాను.

పసుపులేటి కృష్ణమూర్తి.
ప్రధాన కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమరయోధుల సంఘం, తెనాలి.

రసాయనిక ఎరువుల పంపిణీ: గ్రామ సేవకుల పాత్ర

రసాయనికపు పెరువులకోసం రైతులకు గ్రామ సేవకులు కార్డులను పంపిణీచేసే సందర్భంలో ఏవో కొన్ని అవకతవకలు జరుపుతున్నట్టు ఇటీవల కొందరు పత్రికలు విమర్శిస్తున్నారు. ఇది దురదృష్టకరం.

రసాయనికపు పెరువుల సరఫరాలో గ్రామసేవకులు గణనీయమైన పాత్రను నిర్వహించడం గమనించ తగిన విషయం. రోపాలు వాస్తవంగా ఎక్కడ వున్నాయో గమనించి వాటిని నిర్మూలించడానికి తగిన కృషి పల్లెడం ప్రజల ప్రధాన కార్యక్రమం. అయితే, విరాధాలమైన విమర్శలు కలిగించడం ప్రజాస్వామ్య యుగంలో పక్షంత్రాయం కాదు.

గ్రామ సేవకుల మహర్షికలు ఎరువుల పంపిణీలో రైతులకు సహాయపడే ప్రధాన కార్యక్రమంలో కృషి గావిస్తున్నప్పుడు విమర్శలు వారి కృషికే అవరోధం కల్పించగలవనడంలో అతిశయోక్తిలేదు.

అధికోత్పత్తికి అన్ని విధాల అవకాశం కలిగించే రసాయనికపు పెరువులు ప్రతి రైతుకు లభించడానికి ప్రతి కార్యకర్త నిష్పక్షపాతంగా కృషిసేసి విమర్శలకు తావులేకుండా చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎ. జానకిరామయ్య.
అధ్యక్షులు, గుంటూరుజిల్లా గ్రామసేవకుల, సేవకుల సంఘం, ఇంకొల్లు, బాపట్ల మండలి.

విజయనగరం జిల్లా ఏర్పాటుకు తక్షణ చర్యలు గైకొనాలి

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుంచి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, నేటి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విజయనగరం జిల్లా తప్పక ఏర్పడగలదని చెప్పిన మాటలు ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. విజ్ఞాన కేంద్రం విజయనగరం అనేక అవకాశాలు వుండికూడా అభివృద్ధి లేక వెనకబడిపోయినది. కలకత్తా మద్రాసు మెయిన్‌లైన్‌లో వుండి, రాయపూడువరకు ప్రత్యేక రైలు మార్గం కలిగి, ప్రధాన వ్యాపారస్థలమయిన విజయనగరంలో పారిశ్రమిక ఏర్పరచడానికి విశేషంగా అవకాశాలు వున్నాయి.

బొబ్బిలి, పార్వతీపురం, పాలూరు, శృంగవరపుకోట, కిమిడివట్లం, పీపురుల్లి ప్రాంతాలకు, శ్రీకాకుళం, విశాఖపట్నాలకు విజయనగరమే కేంద్రం. ఈ ప్రాంతాలలోని మొత్తం ఏడు తాలూకాలతో విజయనగం జిల్లా ఏర్పడినదు పట్టణ. ప్రాంతం అభివృద్ధికి అవకాశాలు హెచ్చుగా వుంటాయని ప్రజలు దీర్ఘకాలంనుండి చూస్తున్నారు. వరలో ఈ ప్రస్తావన వచ్చినపుడు నాయకులు తప్పక విజయనగరం జిల్లా ఏర్పాటు జరుగుతుందనడంతో కోరికలు జరిగిపోవడంవిని పరితం కూర్చాం.

నేటికైనా రాష్ట్ర మంత్రివర్గంవారు ఈ విషయాన్ని పరిశీలించి, వెంటనే విజయనగరం జిల్లా ఏర్పాటుకు తక్షణ చర్యలు గైకొనడం ఎంచితం. ప్రత్యేకజిల్లా ఏర్పడేవరకు ఈ ప్రాంతం ప్రజల ఈతిబాధలు యథాతథంగానే మిగిలిపోతాయి.

"ఆచార్య" నూతి నారాయణరావు,
విజయనగరం.

వియత్నాం సమస్యపై బ్రిటన్ పథకంపట్ల అమెరికా హర్షం

వాషింగ్టన్ ప్రతిపాదనల కంటె విస్తృతమైనవని భావన

బ్రౌన్ షట్పూత్ర ప్రణాళిక ఆమోదయోగ్యమైనది కాదని మాస్కో రేడియో వ్యాఖ్య

వాషింగ్టన్, అక్టోబర్ 7— వియత్నాంలో శాంతిసాధనకు బ్రిటన్ సూచించిన షట్పూత్ర ప్రణాళికవల్ల శాంతి సంప్రతింపులకు మాస్కో కృషి చేయడమో, యుద్ధాన్ని కొనసాగించడమో తేల్చుకొనవలసి వున్నదని అమెరికా అధికారులు నిన్న వ్యాఖ్యానించారు.

బ్రిటన్ ప్రతిపాదనలు ఆమోదయోగ్యమైనవికావని నిన్న రాత్రి మాస్కో రేడియో వ్యాఖ్యానించింది.

బ్రైటన్‌లో జరుగుతున్న లేబర్ పార్టీ వార్షిక మహాసభలో బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ బ్రౌన్ వియత్నాం శాంతిసాధనకు సూచించిన షట్పూత్ర పథకం వల్ల ఇక్కడ అనవసర వర్గాల వారు హర్షం వెలిబుచ్చారు. అయితే ఆ పథకాన్ని సమగ్రంగా పరిశీలించి దేశాలను కూడా అంగీకారానికి చేర్చి పటిష్టం చేయాలి. ఈ చర్యను అమలుజరిపే బాధ్యత ఆ సంఘానికి అప్పగించాలి.

ఆ సంఘం, అధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి పరిరక్షక దళాన్ని వుంచాలి.

ఈ పథకాన్ని అమలుజరపడంద్వారా శాంతిని సాధించవచ్చునని తాను విశ్వసిస్తున్నానని శ్రీ బ్రౌన్ అన్నారు.

ఉథాంట్ చర్చలు

న్యూయార్క్, అక్టోబరు 7— సంప్రతింపులకు అనువైన వాతావరణం కల్పించాలన్న ఆశాభావంతో వియత్నాం యుద్ధంతో సంబంధంగల ప్రభుత్వాలతో సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్టు సమితి అధికార ప్రతినిధి నిన్న ఇక్కడ చెప్పారు.

ఉథాంట్ ఏయే ప్రభుత్వాలతో చర్చలు జరుపుతున్నదీ, ఒప్పందానికి అవకాశాలను గురించి తెలియజేయడానికి ఆయన నిరాకరించారు.

దక్షిణ వియత్నాం అడవులలో గెరిల్లాల ఏరివేత

సైగాన్, అక్టోబర్ 7 — దక్షిణ వియత్నాం అడవులలో గెరిల్లాలు, ఉత్తర వియత్నాం సైనికుల ఏరివేతను జరుగుతున్న దర్యలలో దాదాపు రెండు వేలమంది తమ్యూనిస్టులు మరణించినట్టు అమెరికా ప్రతినిధి చెప్పారు.

హానోయ్ ప్రకటన

హాంకాంగ్, అక్టోబర్ 7—వియత్నాంలో శాంతిసాధనకు ఎట్టి ప్రతిపాదన జరిగినా దక్షిణ వియత్నాం జాతీయ విమోచన సంఘ సమస్యను పరిష్కరించాలని హానోయ్ అధికార వార్తాపత్రిక కన్న స్పష్టం చేసింది.

దక్షిణ వియత్నాం ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సంస్థ అది ఒక్కటేనని ఆ పత్రిక స్పష్టంచేసింది.

బ్రిటన్ ప్రతిపాదనలకు రష్యా తిరస్కృతి

లండన్, అక్టోబరు 7 — వియత్నాంలో శాంతిసాధనకు బ్రిటన్‌చేసిన తాజా ప్రతిపాదనలు ఆమోదయోగ్యమైనవి కావని మాస్కో రేడియో నిన్న రాత్రి పేర్కొన్నది.

బ్రిటిష్ లేబర్‌పార్టీ ప్రతిపాదనలు అమెరికా లొగడ చేసిన ప్రతిపాదనలే పోలి వున్నవని మాస్కో రేడియో స్పష్టం చేసింది.

యుద్ధాన్ని రెండువైపులవారు ఒకసారి విరమించాలని బ్రిటిష్ లేబర్‌పార్టీ కోరుతున్నదని, అంటే దురాక్రమణదారుని, దురాక్రమణకు గురిఅయినవారిని ఒకే గాటన కట్టి వేయడం జరిగినదని, ఇది సోవియెట్‌యూనియన్‌కు ఆమోదయోగ్యమైనదికాదని మాస్కో రేడియో స్పష్టంచేసింది.

జపాన్‌కు హానోయ్ విరసన

దక్షిణ వియత్నాంకు సైనిక ప్రతినిధి వర్గాన్ని పంపడంద్వారా అమెరికా దురాక్రమణదారులతో జపాన్ లాలూచీ అవుతున్నదని ఉత్తర వియత్నాం విరసన తెలియచేసింది.

చేతివస్తువుల ఎగుమతుల అభివృద్ధి

న్యూఢిల్లీ, అక్టోబరు 7— 1965-66 సంవత్సరంలో చేతివస్తువుల ఎగుమతులు 2.4 కోట్ల మేరకు హెచ్చినవి. 1964-65 లో 25.4 కోట్ల రూపాయల విలువగలవి, 1965-66లో అధికంగా విదేశాలకు ఎగుమతి గణనీయంగా హెచ్చింది.

విజయవాడ, అక్టోబరు 7— ఇక్కడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలయం తరపున పై ఎనిమిదవ శేదీ సాయంత్రం శ్రీ అడిషనల్ తమ రచనను విడిపిస్తారని సంపాదకులు శ్రీ విజయభక్తి ఉమాశాస్త్రీశ్వరరావు తెలియచేశారు.

"హానోయ్‌పై దాడిచేసే ఉద్దేశం అమెరికాకులేదు"

పత్రికాగోష్ఠిలో జాన్సన్ స్పష్టీకరణ

వాషింగ్టన్, అక్టోబర్ 7— ఉత్తర వియత్నాంపై దాడిచేసే ఉద్దేశంగాని, దాన్ని ఆక్రమించే ఉద్దేశం గాని తమకు లేదని అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఉత్తర, దక్షిణ వియత్నాంల మధ్య విస్తైనిక మండలానికి చెందిన అగ్నేయ రంగంలో విమానదాడులను నిలిపివేయాలన్న అమెరికా నిర్ణయంవల్ల తమ్యూనిస్టులు కూడా శాంతిసాధనకు అనుగుణమైన చర్యలను గైకొనగలరన్న ఆశాభావాన్ని జాన్సన్ వెలిబుచ్చారు.

మనీలాలో జరగనున్న శిఖరాగ్రసభ దుస్సాహసమను ప్రతిపటించడంలో దక్షిణ వియత్నాంకు తోడ్పడంలో అన్ని దేశాలను సమీకరించగలదని జాన్సన్‌వ్యాఖ్యానించారు.

వియత్నాంలో అమెరికా లక్ష్యం పరిమితమైనవని, ఇతర దేశాలకు యుద్ధం విస్తరించినపక్షంలో దారుణ పరిణామ ఏర్పడగలవని తాను గుర్తించానని ఆయన అన్నారు.

జిల్లాలో దుకాణాల దోపిడీ

బొంబాయి, అక్టోబరు 7 — బొరంగా బాడ్‌కు 40 మైళ్ళదూరంలో వున్న జిల్లాలో నిన్న ఉదయం ముందుగుణ సుమారుడజను దుకాణాలను దోపిడీచేశారు. కొన్ని దుకాణాలను తగులబెట్టారు.

మహాశ్మాపూర్ నిగ్రహంపై కొందరు దుండగుల ఎముకల దండను వేయడంతో రెండు వర్గాలమధ్య ఈ సంఘర్షణ జరిగింది.

ఈ సంఘటనను పురస్కరించుకుని జిల్లాలో కర్ఫ్యూ విధించారు.

మహారాష్ట్రలో సగటున సీటుకు ఆరుగురి దరఖాస్తు

కాంగ్రెసు టిక్కెట్లకు అప్లికేషన్లు

బొంబాయి, అక్టోబరు 7 — బొంబాయి నగరం. నివహా మహారాష్ట్రలోని 242 అసెంబ్లీ సీట్లకు పోటీ చేయడానికి ప్రదేశ్ కాంగ్రెసుకు 1,455 దరఖాస్తులు వచ్చాయి.

40 పార్లమెంటు సీట్లకు 283 అప్లికేషన్ వచ్చాయి.

ప్రస్తుతం సభ్యులుగా వున్నవారు, మంత్రులు కాంగ్రెసు టిక్కెట్లకు దరఖాస్తులు పంపారు

సగటున సీటుకు ఆరు అప్లికేషన్లు వచ్చాయి. 70 మంది స్త్రీలు కాంగ్రెసు టిక్కెట్ల కోసం దరఖాస్తులు పంపారు.

మైసూరు-మహారాష్ట్ర ముఖ్యమంత్రుల "రహస్య ఒప్పందం"

శ్రీ ధులప్ ఆరోపణ

కల్యాణ్, అక్టోబర్ 7— వచ్చే ఎన్నికలు ముగిసేవరకు సరిహద్దు సమస్యను పరిష్కరించరాదని మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు "రహస్య ఒప్పందానికి" వచ్చినట్టు మహారాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. ఎస్. ధులప్ నిన్న ఆరోపించారు.

ఎన్నికలలో కాంగ్రెసు విజయావకాశాలు దెబ్బతినకుండా వుండేందుకు ఈ ఒప్పందం జరిగినదని ఆయన అన్నారు. కాంగ్రెసు అధిష్ఠానవర్గం కూడా దానికి అమోదించినట్టు ఆయన ఆరోపించారు.

కేరళ ఎలెక్ట్రిసిటీ బోర్డు ఇంజినీర్లు సమ్మెచేసి, విద్యుచ్ఛక్తి సరఫరాకు విఘాతం కలిగించిన పక్షంలో ప్రభుత్వం కఠినచర్యలు తీసుకొనగలదని గవర్నర్ శ్రీ భగవాన్ సహాయ హెచ్చరించినట్టు తిరువేంద్రంవార్త.

రష్యాలో అమెరికా కొత్త రాయబారి

వాషింగ్టన్, అక్టోబర్— సోవియెట్ యూనియన్‌లో అమెరికా రాయబారిగా ఎల్స్‌వర్త్ బంకర్‌ను నియమించాలని తాను నిర్ణయించినట్టు ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

అమెరికన్ రాజ్యాంగ వ్యవస్థలో అమెరికా రాయబారిగా ఎల్స్‌వర్త్ బంకర్‌ను నియమించగలనని కూడా ఆయన ప్రకటించారు.

మనీలా సభ అజెండా

మనీలాలో జరగనున్న ఏడు రాజ్యాల శిఖరాగ్రసభ అజెండాను రూపొందించడానికి ఏడు ప్రభుత్వాల మధ్య సంప్రతింపులు జరుగుతున్నవని ఆయన అన్నారు.

ఇండోనేసియాకు అమెరికా సహాయం

ఇండోనేసియాకు అమెరికా సహాయాన్ని పునరుద్ధరించకట్టు తెలియజేయడానికి తాను సంతోషిస్తున్నానని ఆయన అన్నారు. అమెరికా, ఇండోనేసియా ప్రజల ప్రయోజనాల దృష్ట్యా తాను ఈ నిర్ణయం గైకొన్నట్టు ఆయన అన్నారు.

పసిఫిక్ దేశాలలో జాన్సన్ పర్యటన

17 వ తేదీన వెలింగ్టన్ ప్రయాణం

వాషింగ్టన్, అక్టోబర్ 7— మనీలా శిఖరాగ్ర సభ ముందు గాని, ఆ తర్వాత గాని మరి అయిదు పసిఫిక్ రాజ్యాల రాజధాని నగరాలను సందర్శించగలనని ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

తాను 17వ తేదీన హోనలులూ నుండి వెలింగ్టన్ వెళ్ళవలసట్టు ఆయన తెలియజేశారు.

ఈ క్రింది పేర్కొన్న కార్యక్రమం ప్రకారం తాను పర్యటించగలనని జాన్సన్ చెప్పారు:

న్యూజిలాండ్ 19,20 తేదీలు. ఆస్ట్రేలియా 21, 22 తేదీలు. ఫిలిప్పీన్స్ 23 నుంచి 27 వరకు, థాయిలాండ్ 27 నుంచి 30వ తేదీ వరకు, 30, 31 మలేసియా, దక్షిణకొరియా అక్టోబర్ 31, నవంబర్ 1 తేదీలు.

నవంబర్ రెండు లేదా మూడు తేదీలలో అలాస్కా మీదుగా స్వదేశం తిరిగి రాగలనని ఆయన తెలియజేశారు.

పాక్ జలాంతర్గాములు స్థావరంగ చిటగాంగ్ అభివృద్ధి

చైనానుంచి నాలుగు, ఫ్రాన్సునుంచి మూడు సబ్‌మెరీన్లు త్వరలో రానున్నట్టు వార్త

కలకత్తా, అక్టోబరు 7— కమ్యూనిస్టు చైనా వాగ్దానంచేసిన నాలుగు జలాంతర్గాములకు చిటగాంగ్ రేవును స్థావరంగా పాకిస్తాన్ రూపొందిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలద్వారా నేడు తెలియవచ్చింది.

తూర్పు పాకిస్తాన్‌లోని చిటగాంగ్ రేవును జలాంతర్గాముల స్థావరంగా అభివృద్ధి చేయడం జరుగుతున్నది. ఈ రేవు ఇంకా సిద్ధం కానందున నాలుగు కమ్యూనిస్టు చైనా జలాంతర్గాములు "స్థావర ప్రదేశానికి క్షేమంగా వున్నాయి."

ఫ్రాన్సునుంచి పాకిస్తాన్‌కు మరొక మూడు జలాంతర్గాములు రానున్నాయి.

మంగళడాం నిర్మాణం పాక్ ఉన్మాదం

శ్రీనగర్, అక్టోబరు 7 — పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో మంగళడాం నిర్మాణం గురించి కేంద్రప్రభుత్వానికి తెలుపుమని అసెంబ్లీలో కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ నిన్న తెలిపారు.

జనసంఘం నాయకుడు శ్రీ ప్రేమ్‌నాథ్ డోగ్రా అడిగిన ప్రశ్నకు ఆయన జవాబు చెబుతూ రాష్ట్రప్రభుత్వం ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకొచ్చినదని అన్నారు.

మంగళడాం నిర్మాణం వలన 30 వేల మంది నిర్వాసితులు కాగలరని, ఇంతకు పూర్వమే అన్ని మంది దెబ్బతిన్నారని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు.

రాష్ట్రాల అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వానికి తెలిపామని. కేంద్రం సముచిత చర్యలు గైకొన గలదని విశ్వసిస్తున్నామని శ్రీ సాదిక్ అన్నారు.

శ్రీ స్వర్ణసింగ్‌కు పీర్జాదా విందు

ఇండో-పాక్ సమస్యలు ప్రస్తావనకు రాలేదట

న్యూయార్క్, అక్టోబర్ 7— పాకిస్తాన్ విదేశాంగ మంత్రి పీర్జాదా మొన్నరాత్రి భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ గౌరవార్థం విందు నేరారు. ఈ విందులో వీరు ఇండో-పాకిస్తాన్ సమస్యలను గురించిగాని, ఇతర సమస్యలను గురించిగాని చర్చించలేదు.

లండన్‌లో కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం జరిగిన సందర్భంలో శ్రీ పీర్జాదాకు శ్రీ స్వర్ణసింగ్ ఏర్పాటుచేసిన విందుకు ప్రతిగా పాకిస్తాన్ విదేశాంగమంత్రి ఈ విందు ఏర్పాటు చేశారు.

లండన్‌లో జరిగిన విందుకు ఇతరులు ఎవరూ రానందువల్ల వీరు ఇండో-పాకిస్తాన్ సమస్యలను గురించి లాంఛనంగా చర్చించారు.

న్యూయార్క్‌లో పీర్జాదా ఏర్పాటుచేసే విందులో ఆ సమస్యను గురించి తిరిగి చర్చించవచ్చునని శ్రీ స్వర్ణసింగ్ ఆశించారు కాని, ఈ విందుకు కొరియా వైస్ ప్రెసిడెంట్, పాకిస్తాన్ దౌత్యోద్యోగి కూడా హాజరయినందువల్ల విదేశాంగ మంత్రులు ఎట్టి చర్చలు జరపలేదు.

భూటాన్‌పై చైనా దురాక్రమణ చర్యలు

అప్రమత్తతతో వ్యవహరించాలని పి. ఎస్. పి. విజ్ఞప్తి

లక్నో, అక్టోబరు 7 — "కీలకమైన హిమాలయన్ రాజ్యం-భూటాన్‌లోకి ఇరవై చైనీయులు చొచ్చుకొనివచ్చారట" అని విశ్వభారత ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం నిన్న "తీవ్ర ఆందోళనను" వ్యక్తపరచినది.

ఈ సందర్భంలో ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం ఒక తీర్మానం ఆమోదిస్తూ కొంతకాలం చైన భూటాన్‌పై దురాక్రమణకు పన్నాగాలు చేస్తున్నదని, రాజ్యవిస్తరణ కాంక్షతో వ్యవహరిస్తున్నదని, ఈ విషయం అందరికీ తెలియవలసిన పేర్కొన్నారు.

రెండు సంవత్సరాల క్రితం భూటాన్ ప్రధానిని హత్యచేసినట్టే నుంచి చైనా దురాక్రమణ పన్నాగాలు తీవ్రమవుతూ వచ్చినవని ఆ తీర్మానంలో వివరించారు.

భూటాన్ భూభాగంపై చైనా దురాక్రమణ పన్నాగాలను త్రిప్పికొట్టడానికి వెంటనే ప్రభుత్వం చర్యలు గైకొనాలని విజ్ఞప్తి చేశారు.

భూటాన్‌పై దురాక్రమణ ఇండియాపై దురాక్రమణగా పరిగణిస్తామని 1959 లో నెహ్రూ ప్రకటించారని. అదేవిధానానికి ఇండియా కట్టుబడి వున్నదని వివరించారు.

ఆ విధానాన్ని ఆదరణలో చూపించేందుకు తరుణం ఆసన్నమైనదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

భూమిశిస్తు రద్దుకు పి. ఎస్. పి. హామీ

వ్యవసాయం, ఆహారం, కార్మిక సమస్యలకు సంబంధించిన ఎన్నికల ప్రణాళికపై చర్యను పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం నిన్న ముగించినది.

భూమిశిస్తును రద్దు చేయడానికి కృషి చేయగలమని ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చారు. సోషలిజం స్థాపనకు చర్యలు గైకొనగల మని కూడా పేర్కొన్నారు.

ఐక్యరాజ్య సమితితో ఇండియా సహకారం

ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ప్రశంస

న్యూయార్క్, అక్టోబర్ 7— ఇండియా ఎల్లప్పుడూ సమితి పరిధిని, సమితితో పూర్తిగా సహకరిస్తున్నదని ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న చెప్పారు.

ఇండియా విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ ఉథాంట్ పైవిధంగా అన్నారు.

ఉథాంట్‌కు శ్రీ స్వర్ణసింగ్ టోస్టు ప్రతిపాదిస్తూ ఆయన అంతర్జాతీయ సేవకు తన జీవితాన్ని అంకితంచేసిన మహనీయుడని, ఆయన నాయకత్వం క్రింద ఐక్యరాజ్య సమితి ఎంతగానో అభివృద్ధి చెందినదని కొనియాడారు.

ఉథాంట్ నాయకత్వం ప్రపంచ సంస్థకు మరికొన్ని సంవత్సరాలు అత్యంత కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ స్వర్ణసింగ్‌కు ఉథాంట్ టోస్టు ప్రతిపాదిస్తూ సమితి ప్రణాళికకు కట్టుబడివుంటూ సమితికో ఎల్లప్పుడూ సహకరిస్తున్న దేశానికి చెందినవ్యక్తి శ్రీ స్వర్ణసింగ్ అని ప్రశంసించారు.

ఈ విందుకు ఈ క్రిందివారు హాజరైనారు:

సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికో, అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డ్‌బర్గ్, బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ కార్‌డన్, జాంబియా విదేశాంగ మంత్రి, మెక్సికన్ విదేశాంగశాఖ ఉపమంత్రి. సమితి ఉపకార్యదర్శులు శ్రీ పి. వి. నరసింహన్, రాల్ఫ్ బంచ్, నెస్టెరెంకో, ఇండియా ప్రతినిధులు శ్రీ జి. పార్థసారథి, అజీమ్ హుస్సేన్, జనరల్ ఎస్. ఎన్. చౌధురి.

ప్రభుత్వ వ్యయంలో పొదుపు

కేంద్ర మంత్రి శ్రీ ఖన్నా సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 — ప్రభుత్వం వ్యయంలో పొదుపును పాటించవలసిన చర్యలను గురించి చర్చించడానికి కేంద్ర ఆర్థిక మంత్రి తన సహచరులను ఆహ్వానించాలని గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి సూచించారు.

వివిధ మంత్రిత్వ శాఖలలో పొదుపుకు సంబంధించిన అంశాలపై శ్రీఖన్నా ప్రధానికి లేఖ పంపుతూ లేఖలు వ్రాశారు. ఆర్థిక మంత్రి ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ అంశాలకు సంబంధించిన సమస్యలు దాదాపు పరిష్కారం కాగలవనే ఆశాభావాన్ని ఆయన ఇతరుల ప్రధానికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

ప్రధాని సూచించిన విధంగా రేటాయింపులలో కోత విధించిన పక్షంలో పురోభివృద్ధి కార్యక్రమాలు దెబ్బతినగలవని శ్రీ ఖన్నా అన్నారు.

ఆర్థిక మంత్రిత్వశాఖ, ఇతర శాఖలమధ్య సైన్య తరచు "రాకపోకలు జరపడం" దుర్వ్యయానికి దోహదం చేస్తున్నదని, పరిపాలనాసామర్థ్యం దెబ్బతింటున్నదని శ్రీ ఖన్నా తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమశాఖ సహమంత్రిణి శ్రీమతి మరగతం చంద్రశేఖర్ అక్టోబర్ మూడవ తేదీన పబ్లిక్ వర్క్స్ కమిషన్ పరీక్షలకు హాజరయ్యే షెడ్యూలు తరగతుల విద్యార్థుల ప్రత్యేక శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవంచేసినట్లు పత్రికావార్త.

వివిధ స్థాయిలలో సమన్వయ కృషి లోపం

వ్యవసాయాభివృద్ధికి అంతరాయం కావున్నదట

న్యూఢిల్లీ, అక్టోబరు 7 — కడచిన కొంచె సంవత్సరాలలో మన వ్యవసాయరంగం అభివృద్ధికి అంతరాయంగావున్న ప్రధాన సమస్యలలో రాష్ట్రస్థాయిలోను, ప్రాంతీయ స్థాయిలోను, బ్లాక్ స్థాయిలోను సక్రమ సమన్వయం లోపించడమేనని వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎ. బి. జోషి పేర్కొన్నారు.

అంతర్జాతీయ రైతు కమిషన్ సమావేశంలో నిన్న ఆయన మాట్లాడుతూ ఈ లోపాలను సరిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం గైకొన్న చర్యలను వివరించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయాలు స్థాపించిన రాష్ట్రాలలో వ్యవసాయ శాఖకు సంబంధించిన పరిశోధన, విస్తరణ కృషిని కూడా వాటికి అప్పగించాలని ఆయన సూచించారు.

విదేశ సహాయం

కేంద్ర ఆర్థిక మంత్రి ఆశాభావం

న్యూఢిల్లీ అక్టోబరు 7 — నాల్గవ ప్రణాళికలో ప్రస్తుత సంవత్సరంలో ప్రాజెక్టులకు సహాయం గురించి చర్చించడానికి ఇండియా సహాయ సంస్థ వచ్చే నెల ఎనిమిది లేదా తొమ్మిదితేదీలలో సమావేశం కాగలదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ కరణ్ చాందా నిన్న పేర్కొన్నారు.

సహాయం చేస్తామని హామీనిచ్చిన దేశాలు ఆయా బాధ్యతలను పాటించగలవని ఆయన అన్నారు.

వచ్చే సంవత్సరం కూడా నాన్-ప్రాజెక్టు సహాయం వుండగలదని ఆయన ఇమ్మనుడు. శ్రీ చాందా అమెరికా పర్యటన నుంచి నిన్న ఇక్కడకు తిరిగివచ్చారు.

అప్పులు తీర్చడం విషయం కొన్ని మార్పులు చేయడానికి, కెనడా, బ్రిటన్‌లు ఇండియా ప్రతిపాదనకు సుముఖంగావున్నట్టు ఆయన తెలిపారు.

నాల్గవ ప్రణాళికకు విదేశ సహాయం విషయంలో తాను ఆశాభావంతో వున్నానని ఆయన అన్నారు. తగినంతగా విదేశ సహాయం లభించడనే ఊహపై ఆధారపడి నాల్గవ ప్రణాళికను పునఃపరిశీలించాలనే వాదన సరి అయినది కాదని ఆయన పత్రికాగోష్ఠిలో స్పష్టపరచారు.

దాదాపు పదిహేను అక్షరాల ప్రభుత్వోద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న అఖిలభారత ఎన్. జి. ఓ. ల ఫెడరేషన్ మహాసభ నవంబర్ మొదటివారంలో తిరువేంద్రంలో జరుగుతుంది.

శస్త్ర చికిత్స అక్కర్లేకుండా బాధాకరమైన మొలలను కొత్త విధానంగా అణచివేయును

దురదను పోగొట్టును, బాధను నివారించును.

న్యూయార్కు—విజ్ఞాన శాస్త్రీయంగా కొత్త వివరాక పద్ధతులు ప్రచారంగా కనిపెట్టబడింది. అది మొలలను అణచివేసి దురదను పోగొట్టి, తీవ్రసందర్భములలో తప్ప శస్త్ర చికిత్స అక్కర్లేకుండా బాధను నివారించే ఆశ్చర్యకరమైన శక్తిగలది.

ఆధునిక వైద్యశాస్త్రపరంగా ఇదివరకే ఆధునికమైన పద్ధతులు ఉన్నవి. కాని, మరిన కనిపెడి దుష్పరం అన్నది. దాని పెట్టాలి కనుక తూర్పుగా పెట్టాలి అంటే చేయడం కుదరదు.

అన్నిటికి మించిన అత్యంత ఆశ్చర్యకరమైన విషయం చేసిన తరువాత 10 నుంచి 20 సంవత్సరాలు గడిచినా మొలలు తిరిగి వచ్చే పరిస్థితి వచ్చినట్టు కనిపించదు.

ఇలాంటి రోగప్రతిపత్తిగల పరిశోధనలు చేసిన వారికి ఇవి ఒక గొప్ప ఆశ్చర్యకరమైన వార్తగా. అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ప్రకారం ఈ కనుగొనడం ప్రతి సంవత్సరం 200 మంది రోగులలో

డెహ్రాడూన్‌లో వైశ్యుల చర్యలకు దిగిన విద్యార్థులపై కాల్పులు

పోలీసులకు, ప్రదర్శకులకు మధ్య సంఘర్షణలో ఇద్దరి మృతి

ఆగ్రా సమీపంలోని కిరోలీలో అరుగురికి గాయాలు

డెహరాడూన్, అక్టోబర్ 6—

ఇక్కడి కాక్‌టవర్ ప్రాంతంలో పోలీసులు నేడు విద్యార్థుల గుంపుపై కాల్పులు జరిపారు.

నేడిక్కడ పోలీసులకు, విద్యార్థులకు మధ్య జరిగిన సంఘర్షణలో ఇద్దరు మరణించినట్టు, మరి 12 మందికి గాయాలు తగిలినట్టు అధికార వార్తలు తెలుపుతున్నవి.

పోలీసుల ఆత్మరక్షణ నిమిత్తం కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు.

ఈ సంఘర్షణలో ఒక సుబేదార్, ఒక కానిస్టేబుల్, కొందరు హోంగార్డులు గాయపడ్డారు.

విండర్ బ్రిడ్జి సమీపంలో ఒక సి.ఎ.సి. కారును తగులబెట్టారు.

కొత్వాలిపై విద్యార్థులు కొంతసేపు రాళ్ళు రువ్వి పోలీసులు లాఠీ ఛార్జి జరిపినతర్వాత చెదరిపోయారు.

ఒక పోలీసు గస్తీ కేంద్రంపై వాడ ఇటుకలు కూడా రువ్వారు.

విద్యార్థులు రాళ్ళు రువ్వి సందున దాలా దుకాణాలకు కూడా నష్టం సంభవించింది.

డెహరాడూన్‌లో నిన్నటి ఆందోళన కరంగా వుంది. 144వ సెక్షన్‌ను ప్రవేశపెట్టారు.

ఆగ్రా సమీపగ్రామంలో పోలీసు కాల్పులు

ఆగ్రా, అక్టోబర్ 6— ఇక్కడకు పద కొండమైళ్ళ దూరంలోవున్న కిరోలీలో ఒక గుంపుపై పోలీసులు నేడు కాల్పులు జరిపినట్లు ఇక్కడకు వార్త చేరింది.

ఈ అల్లర్ల సందర్భంలో గాయపడిన అరుగురిని అమలత్రిలో చేర్చారు. వారిలో ఇద్దరు పోలీసు లున్నారు.

ఫిరోజాబాద్‌లో రైల్వేస్టేషన్‌పై దాడి

ఫిరోజాబాద్‌లో ఒక గుంపు రైలు స్టేషన్ పైన, బస్సుస్టాండు పైన దాడిచేసినదని, టిక్కెట్లను, స్టేషనను లూటీచేసినదని, బస్సుస్టాండు, పోస్టాఫీసుల వద్ద గల అనీసుకు నిప్పుపెట్టినదని వార్త చేరింది.

ఈ గుంపులో దాలామంది విద్యార్థులు నగరంలోని దుకాణాలన్నింటిని మూసివేయాలనడం, వీరి రైళ్లను వరగొట్టడం జరిగిన తర్వాత ఈ గుంపు బస్సుస్టాండువద్దకు చేరినదని, స్టాండును లూటీ చేసిన తర్వాత నిప్పుపెట్టినారని తెలుస్తున్నది.

తర్వాత రైలు స్టేషనుకెళ్ళి టిక్కెట్లను లూటీ చేశారు.

ఈ సంఘటన సందర్భంలో సుమారు 50మందిని అరెస్టు చేశారు.

ఫిరోజాబాదు, హిరణ్‌గంజ్ రైల్వేస్టేషన్లపై విద్యార్థుల దాడి

కాన్పూరు, అక్టోబర్ 6— ఉత్తర రైల్వేకి చెందిన కాన్పూరు-బుందా సెక్షన్‌లోని ఫిరోజాబాదు, హిరణ్‌గంజ్ రైల్వే స్టేషన్లపైన కొంటిద్రుగల విద్యార్థులగుంపు నేడు ఉదయం దాడిచేసినట్టు రైల్వేఅధికారులు తెలిపిన సమాచారం బట్టి తెలుస్తున్నది.

ఆ రైల్వే స్టేషన్‌లో సిగ్నల్ పరికరాలను, టెలిగ్రాఫ్ తీగలను విద్యార్థులు ధ్వంసంచేశారు. ఆ స్టేషన్లనుంచి ఇతర ప్రాంతాలకు వార్తా సౌకర్యాలకు అవరోధం కలిగించారు.

ఉత్తర రైల్వేకి చెందిన జస్వంత్ నగర్, తరథన్ ఎటావా రైల్వేస్టేషన్ పైకూడా విద్యార్థులు దాడి చేశారు. అయితే ఆ సంఘటన గురించి వివరాలింకా అందలేదు.

కల్కా—హౌరామెయిల్ నిలిపివేత

కల్కా-హౌరా మెయిల్‌ను విద్యార్థులు టుండ్లా స్టేషన్ వద్ద ఆటకాయించి, గంటన్నర సేపు నిలిపివేశారు. కాన్పూరు నుంచి మధ్యాహ్నం బయలుదేరిన హౌరా-కల్కా మెయిల్ సాయుధులైన పోలీసులను తీసుకొని వెడుతున్నట్టు అధికార వర్గాలవారు తెలిపారు.

విద్యార్థుల దాడికి గురి అయిన స్టేషన్లకు పోలీసుల హడావుడిని పెళ్ళినట్టు ఇప్పుడు కాలాగా అందిన సమాచారం బట్టి తెలియవచ్చింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చే నిమిత్తం పోలీసు సూపరింటెండెంటును వెంట తీసుకొని జిల్లా మేజిస్ట్రేటు ఇక్కడకు వచ్చినట్టు తెలుస్తున్నది

అలహాబాదులో హర్తాళ్

అలహాబాద్, అక్టోబర్ 6— ఉత్తర ప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో విద్యార్థులపై జరిపిన పోలీసుల కాల్పులకు, లాఠీ ఛార్జీలకు నిరసనగా అలహాబాదులో నేడు హర్తాళ్ జరిగింది.

అలహాబాద్ యూనివర్సిటీ, డిగ్రీ, ఇంటర్మీడియేట్ కాలేజీలకు చెందిన విద్యార్థులు సంయుక్తంగా "అలహాబాద్-బంద్"కు పిలుపునిచ్చారు.

మెయిన్ మార్కెట్, చౌక్, కత్ర, సివిల్ లైన్సులోవున్న దుకాణాలన్నిటినీ మూసివేశారు. అయితే నగరంలో కొన్ని ప్రాంతాలలో నిన్నటిన్న దుకాణాలను మాత్రమే తెరిచారు.

బస్సు సర్వీసుల రద్దు

నగరంలో బస్సు సర్వీసులను రద్దుచేశారు. సైకిల్ రిక్షాలు మాత్రం యథాప్రకారం నగరంలో తిరుగుతున్నాయి. సినిమా హాల్స్‌లో మ్యాటినీలను రద్దుచేశారు. నగరంలోని మార్కెట్లు కాలేజీలనుకూడా నేడు తెరవలేదు.

ఇంతకుమించి నేటి మధ్యాహ్నం వరకు నగరంలో ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

కాన్పూరులో సంపూర్ణ హర్తాళ్

పారిశ్రామికనగరమైన కాన్పూరులోకూడా నేడు సంపూర్ణ హర్తాళ్ జరిగినట్టు కాన్పూరునుంచి అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ప్రతిపక్ష పార్టీలు ఈ సమ్మెను సమైక్యంగా నిర్వహించాయి.

కాన్పూరులో ప్రధానమైన మార్కెట్లు, బ్యాంకులు, విద్యా సంస్థలు మూసివేశారు. స్టేట్ బ్యాంకు, రిజర్వు బ్యాంకులు మాత్రం మామూలుగా పనిచేశాయి. నగరంలో సినిమాలు సర్వీసును రద్దుచేయడం జరిగింది.

నగరంలో ముఖ్యమైన కేంద్రాలలో సాయుధ పోలీసులు గస్తీ కాస్తున్నారు.

బెరెల్లీలో మునిసిపల్ ఆఫీసుపై దాడి : మూడు జీపుల దహనం

బెరెల్లి, అక్టోబర్ 6 — రెచ్చిపోయిన అల్లరిమూక మొన్న మంగళవారం నాడు మునిసిపల్ ఆఫీసుపై దాడిజరిపి, డైరెక్టర్‌ను స్థానికవద్ద గల అనీసుకు నిప్పుపెట్టినదని వార్త చేరింది.

ఈ గుంపులో దాలామంది విద్యార్థులు నగరంలోని దుకాణాలన్నింటిని మూసివేయాలనడం, వీరి రైళ్లను వరగొట్టడం జరిగిన తర్వాత ఈ గుంపు బస్సుస్టాండువద్దకు చేరినదని, స్టాండును లూటీ చేసిన తర్వాత నిప్పుపెట్టినారని తెలుస్తున్నది.

తర్వాత రైలు స్టేషనుకెళ్ళి టిక్కెట్లను లూటీ చేశారు.

ఈ సంఘటన సందర్భంలో సుమారు 50మందిని అరెస్టు చేశారు.

ఫిరోజాబాదు, హిరణ్‌గంజ్ రైల్వేస్టేషన్లపై విద్యార్థుల దాడి

కాన్పూరు, అక్టోబర్ 6— ఉత్తర రైల్వేకి చెందిన కాన్పూరు-బుందా సెక్షన్‌లోని ఫిరోజాబాదు, హిరణ్‌గంజ్ రైల్వే స్టేషన్లపైన కొంటిద్రుగల విద్యార్థులగుంపు నేడు ఉదయం దాడిచేసినట్టు రైల్వేఅధికారులు తెలిపిన సమాచారం బట్టి తెలుస్తున్నది.

ఆ రైల్వే స్టేషన్‌లో సిగ్నల్ పరికరాలను, టెలిగ్రాఫ్ తీగలను విద్యార్థులు ధ్వంసంచేశారు. ఆ స్టేషన్లనుంచి ఇతర ప్రాంతాలకు వార్తా సౌకర్యాలకు అవరోధం కలిగించారు.

ఉత్తర రైల్వేకి చెందిన జస్వంత్ నగర్, తరథన్ ఎటావా రైల్వేస్టేషన్ పైకూడా విద్యార్థులు దాడి చేశారు. అయితే ఆ సంఘటన గురించి వివరాలింకా అందలేదు.

కల్కా—హౌరామెయిల్ నిలిపివేత

కల్కా-హౌరా మెయిల్‌ను విద్యార్థులు టుండ్లా స్టేషన్ వద్ద ఆటకాయించి, గంటన్నర సేపు నిలిపివేశారు. కాన్పూరు నుంచి మధ్యాహ్నం బయలుదేరిన హౌరా-కల్కా మెయిల్ సాయుధులైన పోలీసులను తీసుకొని వెడుతున్నట్టు అధికార వర్గాలవారు తెలిపారు.

బెరెల్లీ కాలేజీ నిరవధికంగా మూసివేత

విద్యార్థుల అల్లర్లకు ప్రధాన కేంద్రమైన బెరెల్లి కాలేజీని నిరవధికంగా మూసివేశారు. కళాశాలకు చెందిన రెండు హాస్టల్స్‌నుంచి విద్యార్థులను ఖాళీచేయించారు.

నవాబ్‌గంజ్, బహేరి, ఆటామండి, మీర్‌గంజ్, ఆస్నాలలోని విద్యాసంస్థలనన్నింటినీ మూసివేశారు.

బెరెల్లి నగరంలోను, బెరెల్లి కాలేజీ, మునిసిపల్ ఆఫీసుల వద్ద సాయుధులైన పోలీసులను కావలా వుంచారు.

103 మంది అరెస్టు

రెండు రోజులుగా జరుగుతున్న అల్లర్ల సందర్భంగా పోలీసులు 103 మందిని అరెస్టు చేశారు.

బెరెల్లిలో అన్ని దుకాణాలను నిన్న తెరిగి తెరిచారు. కాని ప్రభుత్వకార్యాలయాలకు మాత్రం ఉద్యోగులు సక్రమంగా హాజరు కాలేదు.

నవాబ్‌గంజ్ కొట్టాలలో ముగ్గురికి గాయాలు

ఇక్కడకు 18 మైళ్ళ దూరంలో వున్న నవాబ్‌గంజ్ వద్ద మొన్న మంగళవారం నాడు అల్లరి మూకపై పోలీసులు కాల్పులు జరపగా ముగ్గురు గాయపడ్డారు.

సుమారు 600 మంది విద్యార్థులు ఊరేగింపుగా బయలుదేరి రోడ్ వేపకు చెందిన కార్లను, టెలిఫోన్స్, పోస్టాఫీసులను ధ్వంసం చేశారని, దుకాణాలను లూటీ చేశారని ప్రభుత్వ అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

పోలీసు స్టేషన్ తనవానికి నిప్పుపెట్టడానికి విద్యార్థులు ప్రయత్నం చేశారు.

గ్వాలియర్‌లో అరెస్టులు

గ్వాలియర్, అక్టోబర్ 6— గ్వాలియర్ ప్రజల సంయుక్త పోరాట సంఘం కన్వీనరు శ్రీ ఆనంద్ విహారీ మిశ్రాను, మరి ఏడుగురు ప్రముఖులను క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 151 వ సెక్షన్‌కింద నేడు అరెస్టు చేశారు.

పట్టణంలో పరిస్థితి విషమిస్తూ ఉన్నదని ఆరోపిస్తూ వారిని అరెస్టు అయిన వారిలో సంయుక్త సోషలిస్టు పార్టీకి చెందిన శ్రీ కె. పి. మలింద్ హిందూ మహాసభకు చెందిన శ్రీ గులాబ్ సింగ్ బన్వార్ ప్రభృతులు వున్నారు.

రాంచీలో బాష్పవాయు ప్రయోగం

పాట్నా, అక్టోబర్ 6 —రాష్ట్ర రాజధాని నగరమైన పాట్నాలో పరిస్థితి ప్రశాంతంగానే వున్నది. అయితే విద్యార్థుల అల్లర్లు మాత్రం గయ, ముద్దగయ, రాంచీ, హజారీబాగ్, భాగల్పూరు మున్నగు ప్రాంతాలకు విస్తరించినట్టు నేటిరాత్రి ఇక్కడకు అందినవార్తలను బట్టి తెలుస్తున్నది.

ఆ ప్రాంతాలలో 144సెక్షన్‌ను ప్రవేశపెట్టారు.

పోలీసులపై విద్యార్థులు హజారీబాగ్, రాంచీ మున్నగు ప్రాంతాలలో రాళ్ళు రువ్వారని తెలియవచ్చింది. విద్యార్థుల గుంపు రాళ్ళు రువ్విన సందర్భంలో దాలామంది మేజిస్ట్రేట్లు, పోలీసు అధికారులు, ప్రజలు గాయపడిన విమ్మట గత్యంతరంలేక పోలీసులు విద్యార్థుల గుంపుపై బాష్పవాయువును ప్రయోగించారు.

రాంచీలో విద్యార్థుల గుంపు రాంచీ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌ను, రాంచీలోని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను హరివారి గదులలో వెడవరికి రాకుండా నిర్బంధించారు.

నారు అల్లరి మూకపై పోలీసులు కాల్పులు జరపగా ముగ్గురు గాయపడ్డారు.

సుమారు 600 మంది విద్యార్థులు ఊరేగింపుగా బయలుదేరి రోడ్ వేపకు చెందిన కార్లను, టెలిఫోన్స్, పోస్టాఫీసులను ధ్వంసం చేశారని, దుకాణాలను లూటీ చేశారని ప్రభుత్వ అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు

పోలీసు స్టేషన్ తనవానికి నిప్పుపెట్టడానికి విద్యార్థులు ప్రయత్నం చేశారు.

గ్వాలియర్‌లో అరెస్టులు

గ్వాలియర్, అక్టోబర్ 6— గ్వాలియర్ ప్రజల సంయుక్త పోరాట సంఘం కన్వీనరు శ్రీ ఆనంద్ విహారీ మిశ్రాను, మరి ఏడుగురు ప్రముఖులను క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 151 వ సెక్షన్‌కింద నేడు అరెస్టు చేశారు.

పట్టణంలో పరిస్థితి విషమిస్తూ ఉన్నదని ఆరోపిస్తూ వారిని అరెస్టు చేసిన ఉత్తరువును ధిక్కరించినందుకు వారిపై ఈ చర్య తీసికొన్నారు.

అరెస్టు అయిన వారిలో సంయుక్త సోషలిస్టు పార్టీకి చెందిన శ్రీ కె. పి. మలింద్ హిందూ మహాసభకు చెందిన శ్రీ గులాబ్ సింగ్ బన్వార్ ప్రభృతులు వున్నారు.

విద్యార్థుల ఆందోళనలలో ఇతరుల జోక్యం

నిరోధానికి తీవ్ర చర్యలు గైకొనాలని

ఉన్నతస్థాయి చర్చలలో నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6—

విద్యార్థుల ఆందోళనలలో జోక్యం చేసుకొని కల్లోల పరిస్థితిని సృష్టించడానికి ప్రయత్నించే విద్యార్థులు కాని, దుష్టశక్తులపైతగు చర్యలు గైకొనాలని నేడిక్కడ హోం మంత్రి శ్రీ నందా, కొందరు ప్రముఖ విద్యావేత్తల మధ్య జరిగిన ఉన్నత స్థాయి చర్చలలో నిర్ణయించారు.

అట్టి దుష్టశక్తులు విద్యార్థుల ఆందోళనలలో జోక్యం చేసుకోవడంలో నిరోధించడానికి కట్టుదిట్టమైన చర్యలు గైకొనాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.

విద్యార్థుల న్యాయమైన కోర్కెలను పరిశీలించి వాటి పరిష్కరించడానికి ఒకవంతును ఏర్పాటుచేయాలని కూడా ఈ సమావేశంలో అంగీకరించారు.

విద్యార్థులను కలుసుకొని, వారి న్యాయమైన కోర్కెలను వైస్ ఛాన్సలర్లు, ప్రిన్సిపాల్స్ పరిశీలించడానికి వీలుగా తగు చర్యలను గైకొనాలని కూడా నిర్ణయించబడింది. విద్యార్థుల కోర్కెలను విద్యా శాఖాధికారులు పరిశీలిస్తారన్న అభిప్రాయాన్ని విద్యార్థులలో కలిగించాలని నిర్ణయించారు.

గంటకుపైగా శ్రీ నందాతో చర్చలు జరిపిన విద్యావేత్తలలో ఢిల్లీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ పి. డి. దేశ్‌ముఖ్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ శ్రీ డి. ఎస్. కొఠారి, ఎన్. పి. పి మాజీ రైల్వేశ్రేయోభిలాషి మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ ప్రభృతులు వున్నారు.

ఉత్తరప్రదేశ్‌లో మేజర్‌జనరల్ వీరేంద్ర సింగ్ ఇటీవల పర్యటించారు. విద్యార్థుల ఆందోళన వెనుక "రాజకీయ ప్రభావం" వున్నట్టు రాష్ట్రంలోని కల్లోల పరిస్థితిపై మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. విద్యార్థుల ఆందోళన వెనుక కమ్యూనిస్టుపార్టీ ప్రభావం చాలా వున్నట్టు ఆయన అభిప్రాయపడ్డారు.

దేశంలో శాంతిభద్రతల పరిస్థితి గురించి చర్చించడానికి రాష్ట్ర పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ సమావేశాన్ని 11వ తేదీన ఏర్పాటు చేయాలని హోంమంత్రి శ్రీ నందా సంకల్పించారు.

దానితోపాటుగా ఈ సమస్య గురించి చర్చించడానికి 16, 17 తేదీలలో వైస్‌ఛాన్సలర్ల సమావేశం జరుగనున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రేపు నేపాల్‌నుంచి తిరిగి రాగానే మంత్రివర్గంతో విద్యార్థుల సమస్యలను గురించి చర్చించగలరని తెలుస్తున్నది.

(7 వ కాలం తరువాయి)

నేపాల్-భారత్ మైత్రీ సంఘం వారు తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ రెండు దేశాల మధ్య అనాదిగా సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంబంధాలు కలవని అన్నారు.

ఈ సంబంధాలు ఈనాడు రాజకీయ, ఆర్థిక రంగాలలో నవనవగామారుతు దారితీసినవని అమె చెప్పారు.

కొన్ని సందర్భాలలో అపోహలు వచ్చినా అవి రెండు దేశాలమధ్య మైత్రికి అవరోధం కాజాలవని అమె అన్నారు.

నేపాల్-భారత్ మైత్రీ సంఘం అధ్యక్షుడు శ్రీ కృష్ణప్రసాద్ రిజాల్ శ్రీమతి గాంధికి స్వాగతం చెబుతూ శ్రీమతి ఇందిర తమకు ఉత్తమమైన స్నేహితురాలిగా నేపాల్ ప్రజలు ఎరి జీస్తున్నారని, నేపాల్ ప్రజలు సంతోషంలో అమె తమకు అండగా వుండగలరని భావిస్తున్నామని అన్నారు.

జనరల్ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల దరఖాస్తు ప్రతులు

జిల్లా కాంగ్రెసు కమిటీలకు పి.సి.సి. పంపే ఏర్పాట్లు

హైదరాబాద్, అక్టోబర్ 6—వచ్చే జనరల్ ఎన్నికలలో పోటీ చేయడానికి అభ్యర్థులనుంచి కాంగ్రెసు టిక్కెట్ల కోసం వచ్చిన దరఖాస్తుల ప్రతులను 20 వ తేదీలోగా జిల్లా కాంగ్రెసు కమిటీలకు పి.సి.సి. పంపుతుంది

ఈ విషయమై ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సిద్ధారెడ్డి జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులకు ఒక సర్క్యులర్ పంపారు. ఆ దరఖాస్తుల విషయమై కార్యవర్గంతో సంప్రతించి, ఆ దరఖాస్తులను తరిగి 25వ తేదీలోగా పి. సి. సి. కి పంపవలసిందిగా అధ్యక్షులకు ప్రాసిన లేఖలో శ్రీ సిద్ధారెడ్డి విజ్ఞప్తిచేశారు.

సెప్టెంబర్ 20 వ తేదీన జరిగిన ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ సమావేశంలో గైకొన్న నిర్ణయం ప్రకారం ఈ చర్య తీసుకొనవలసినట్టు శ్రీ సిద్ధారెడ్డి తెలియచేశారు.

అమువరిశ్రమలకు రక్షణ

మద్రాసులో శ్రీ సంజీవయ్య వివరణ

మద్రాసు, అక్టోబరు 6 — చేనేత రిజర్వర్ల వంటి 50 వస్తువుల ఉత్పత్తిని అమువరిశ్రమలకు కేటాయించినట్టు కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ తెలిపారు.

రాష్ట్ర పరిశ్రమం పోటీలో అమువరిశ్రమలు వెనుకబడకుండా చూడడానికి కేంద్రం ఈ చర్య గైకొన్నదని, ఈ వస్తువుల ఉత్పత్తికి లైసెన్సులు అవసరం లేదని ఆయన అన్నారు.

న్యూయార్కు కాటన్

న్యూయార్కు, అక్టోబర్ 6—

ఓపెనింగ్	21.60
[illegible]	21.45

నేపాల్‌కు ఇండియా ఆర్థిక సహాయం

తృతీయ ప్రణాళికకు రు. 40 కోట్లు

అందచేయనున్నట్టు ప్రధాని ఇందిర ప్రకటన

ఖట్మండూ, అక్టోబర్ 6—

నేపాల్ తృతీయ ప్రణాళికకు ఇండియా రు. 40 కోట్ల మేరకు ఆర్థిక సహాయం సమకూర్చగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు ప్రకటించారు.

ఇండియా సహాయంతో నిర్మించబడిన సుందరిజల్ ప్రాజెక్టును శ్రీమతి గాంధి ప్రారంభోత్సవం చేస్తూ పైవిధంగా తెలియచేశారు. నేపాల్‌లో స్థానిక సంకల్పించిన కాగితం మిల్లుకు యంత్రపరికరాలను ఇండియా సమకూర్చగలదని ప్రధాని ఇందిర వాగ్దానం చేశారు.

కాగితంమిల్లులో ఉత్పత్తిఅయిన మిగుడు కాగితాలను ఇండియా కొనుగోలు చేయగలదని కూడా శ్రీమతి గాంధి చెప్పారు.

880 లక్షల కిలోవాట్ల పరిమాణం గల తర్నాలి హైడ్రో - ఎలక్ట్రిక్ ప్రాజెక్టు విషయమై ఇండియాకు అత్యంతాసక్తి కలదని ప్రధాని పేర్కొన్నారు.

గత అయిదు సంవత్సరాల కాలంలో నేపాల్‌కు ఇండియా సమకూర్చిన ఆర్థిక సహాయానికి ఇప్పుడు ప్రకటించిన ఆర్థిక సహాయం రెండురెట్లు వుంటుంది.

నేపాల్‌లో కాగితం మిల్లును స్థాపించడానికి చైనా కొంత వాగ్దానం చేసింది కాని సాంకేతికమైనవిచిక్కులవల్ల. ఆర్థికంగా ప్రయోజనకరం కాకపోవడన్న కారణం వల్ల చైనా ఆ ప్రతిపాదనను విరమించుకున్నది.

'కృష్ణాజిల్లాలో కాంగ్రెస్ పూర్తి విజయానికి యత్నిస్తాను'

ఉయ్యూరు సన్మాన సభలో శ్రీ కాకాని ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పామర్రు, అక్టోబర్ 6— ఇక్కడకు ఎనిమిదిమైళ్ళ దూరంలో వున్న ఉయ్యూరులో నేటిసాయంత్రం శ్రీ కాకాని వెంకటరత్నం గారికి ఎలక్షన్ కమిటీ 11వస్థానానికి ఎన్నికైన సందర్భంలో సమవన్నమం జరిగింది.

నేడు ఉదయం దావులూరు గ్రామంనుంచి సంకీర్తన అర్యర్యాన పెద్ద ఎత్తున వూరేగింపుజరిపారు. తర్వాత పెదపోగిరాల ప్రజలు శ్రీ కాకానికి 64 సంవత్సరాలు కనుక 64 ఎద్దు జరుడు, లారీలు, ప్రజలు కట్టి మేళతాళ వాద్యాలతో వైభవంగా వూరేగించారు అనంతరం శ్రీ ఎం. సాంబయ్య విందు చేశారు.

మధ్యాహ్నం కాకాని స్వగ్రామమైన అతకూరులో ప్రజలు ఆనందోత్సాహాలతో తమ నాయకునికి సమస్వాగత మిచ్చి వూరేగింపులో పాల్గొన్నారు, చినవోగిరాల, అనందపురం, వెంకటాపురం, గండిగుంట గ్రామాల ప్రజలు వూరేగింపులో పాల్గొని సాయంత్రం నాలుగు గంటలకు వుయ్యూరు చేరారు.

స్థానిక రిక్రియేషన్‌క్లబ్‌లో తేనీటి విందు జరిగింది, అనంతరం పేలాది ప్రజలు పెక్కు లారీలు, చిన్నకార్లు, రిక్షాలు కూడా తీసి, వూరేగింపు కదిలింది. దారి పొడవునా వీరకాకాని, ఉక్కుకాకాని అనే నినాదాలతో ప్రజలు పూలమాలలువేసి హర్షాన్ని వెలిబుచ్చారు.

మహమ్మదీయులు ప్రత్యేకంగా వారి మసీదు వద్ద సన్మానం జరిపారు. వారి ఆదరాన్ని సైతం అనుభవిస్తూ మేళతాళ వాద్యాలు మసీదులో వాయించి వారి పంతో షాన్ని పెంపొందించారు.

తర్వాత ట్రావెలర్సు బంగళాలో జరిగిన సభకు కృష్ణాజిల్లా సర్పంచుల అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. దాదాపు 70 గ్రామాల వారు పూలమాలవేసి, సన్మాన పత్రాలు, మానవస్త్రాలతో శ్రీ కాకానిని సన్మానించారు.

తరువాత కృష్ణాజిల్లా కాంగ్రెసుపార్టీ కార్యదర్శి శ్రీ కె. క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ, శ్రీ కాకాని 40 సంవత్సరాలనుంచి చేసిన ప్రజాసేవయే యీనాటి సన్మాన స్వరూపమని, ఈ నియోజక వర్గంలో అయనకు పోటీగా అన్ని పార్టీలు కలసి ఐక్య సంఘటనగా ఒకే అభ్యర్థిని పోటీ పెట్టనున్నట్టు తెలుస్తున్నదని, కాని కాకాని విజయం నిస్సందేహమని నమ్మకముందన్నారు. శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ కాకాని ఎన్నికను సందర్భం గర్వకారణమని, ప్రజాస్వామ్యానికి ఇది నవనిదర్శనమని అన్నారు.

వుయ్యూరు సమితి అధ్యక్షులు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు, శ్రీ అక్కినేని భాస్కరరావు, శ్రీ పి. హెచ్. సుబ్బారావు ప్రభృతులు ఉపన్యసించారు.

శ్రీ కాకాని తనకు చేసిన సన్మానానికి కృతజ్ఞతలు తెలియచేస్తూ, తన నియోజక వర్గం ప్రజలు తనకు చూపిన అదరాభిమానాలు తనకు ముగ్ధుణ్ణి చేశాయని, ఇక తన నియోజకవర్గం బాధ్యత వదలి కృష్ణాజిల్లాలో 17 స్థానాలకు కాంగ్రెసుపార్టీకి విజయం చేకూర్చేలాగున ప్రయత్నం చేయగలనని హామీనిచ్చారు.

అంతర్జాతీయ సమస్యల శాంతియుత పరిష్కారం

ముఖ్యావసరమని సంయుక్త ప్రకటనలో

ఇండియా. నేపాల్ ప్రధానుల ఉద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టోబరు 7—

అంతర్జాతీయ సమస్యలన్నీ శాంతియుతంగా సంప్రతింపుల ద్వారా పరిష్కారం కావడం అవసరమని, ఒక దేశం ప్రాదేశిక సమగ్రతపట్ల, సార్వభౌమాధికారంపట్ల మరొక దేశం గౌరవం కలిగి, అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనకుండా వుండే పద్ధతిలో ఈ కృషి జరగాలని ఇండియా, నేపాల్‌లు నేడు వివరించాయి.

నేపాల్‌లో ప్రధాని ఇందిరాగాంధి పర్యటన అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో ఈ విషయం పేర్కొనబడింది.

ఢిల్లీ, ఖట్మండూలలో ఒకేసారి ఈ సంయుక్త ప్రకటన వెలువడింది.

ఇండియా, నేపాల్‌లు తమ తమ ప్రాదేశిక సమగ్రతపట్ల, సంకీర్ణంపట్ల పరిపూర్ణ అవగాహన కలిగి వున్నట్టు ఈ ప్రకటన పునరుద్ఘాటించింది.

ఖట్మండూలో ఇటీవలి పరిణామాలపట్ల ఉత్కంఠతతో తీవ్రఆందోళనను వెలిబుచ్చుతూ ఈ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడానికి చర్చలు ప్రారంభించడంలో తొలి పర్యాయం ఉత్తర వియత్నాంపై బాంబుదాడికి వ్యక్తి జరగడం అత్యవసరమని పేర్కొన్నది.

ఇండియా, నేపాల్‌ల ఆర్థిక, వాణిజ్య సంబంధాలను గురించి ఈ ప్రకటన సమీక్షిస్తూ 1960వసంవత్సరంలో ఈఉభయదేశాల మధ్య కుదిరిన వాణిజ్యఒప్పందం రెండుదేశాలకు చాలా ప్రయోజనకరమైనదని, రానిపూర్తిగా అమలు జరపాలని ప్రధానులిద్దరు అంగీకరించినట్టు పేర్కొన్నది.

నేపాల్‌లో ప్రధాని ఇందిర జరిపిన పర్యటనకు తమపట్ల చర్యగా ఈ ఒప్పందం అమలు గురించి చర్చించడంపైకి ఇండియా వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ త్వరలో ఖట్మండూ వెళ్ళనున్నారు.

నేపాల్ తృతీయ ప్రణాళిక జయప్రదంగా అమలు జరగడానికి ఇండియా ఇతోధికంగా తోడ్పడగలదని ప్రధాని ఇందిర హామీ ఇచ్చినట్టు సంయుక్త ప్రకటన తెలిపింది.

భూటాన్ సంరక్షణ బాధ్యత : ఇందిర వివరణ

ఖట్మండూ, అక్టోబర్ 7—విదేశ దురాక్రమణంనుంచి భూటాన్‌ను రక్షించే బాధ్యత ఇండియాకు కలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో స్పష్టం చేశారు.

భూటాన్‌లోకి చైనా అక్రమ ప్రవేశాలను కొనసాగించిన పక్షంలో ఇండియా ఎట్టి పర్యవసానం గైకొంటున్నారని పత్రికా గోష్ఠిలో అడిగిన ప్రశ్నకు ప్రధాని సైపిదంగా సమాధానం చెప్పారు.

నేపాల్ రాజు మహేంద్రతోను, ప్రధాని శ్రీసూర్యబహదూర్ థాపాతోను, తాము జరిపిన చర్చలలో సమస్యలపై ఇండియా, నేపాల్‌ల ఏకాభిప్రాయాన్ని కలిగి వున్నట్టు స్పష్టమైనదని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

వియత్నాం యుద్ధానికి వ్యక్తి చెప్పడానికి తొలి చర్యగా ఉత్తర వియత్నాంపై బాంబుదాడికి వ్యక్తి జరగడం అత్యవసరమని పేర్కొన్నది.

ఇండియా, నేపాల్‌ల మధ్య సంబంధాలను గురించి నేపాల్ నాయకులతో తాను ప్రస్తావించినట్టు అమె తెలిపారు.

భూటాన్‌లో చైనా దురాక్రమణ చర్యలను గురించి నేపాల్ నాయకులు ఆందోళన చెందుకున్నారా? అని ప్రశ్నించగా "ఈవిషయమైనారు ఆందోళన చెందుతున్నది లేదని నాకు స్పష్టంగా తెలియదు. కాని కొన్ని సంఘటనలవల్ల అందరూ ఆందోళన చెందడం సహజం" అని శ్రీమతి గాంధి సమాధానం చెప్పారు.

నేపాల్‌లో భారత సహాయ సంస్థపేరు మార్పు

నేపాల్‌లోని ఇండియా సహాయ సంస్థ పేరును ఇండియా సహకార సంస్థగా మార్చినట్టు అమె ప్రకటించారు.

ఇండియా సహాయ సంస్థలన్న పేరు ఒకే పక్షానికి చెందినట్టుగా వున్నందువల్ల ఈ మార్పు చేసినట్టు శ్రీమతి గాంధి వివరించారు.

ఇండో—నేపాల్ ప్రజల మధ్య మైత్రి

ఇండియా, నేపాల్‌ల మధ్య ప్రజల స్థాయిలో స్నేహాన్ని, సదవగాహనను పెంచవలసిన ఆవశ్యకత కలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నొక్కిచెప్పారు.

(మిగతా 4 వ కాలంలో)

రాజు మహేంద్రకు రేడియోగ్రామ్ బహూకరణ

ప్రధాని ఇందిరచే

ఖట్మండూ, అక్టోబర్ 7— నేపాల్‌రాజు మహేంద్రకు భారత ప్రధాని శ్రీ

[illegible] తెలిపే అధికారపత్రం

టోకు వ్యాపారులనుంచి పొందవలెనని తూర్పు గోదావరి వర్తకుల నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కాకినాడ, అక్టోబరు 7—

రాము టోకు వ్యాపారులవద్ద కొనుగోలుచేసే ప్రతి సరకుకు విధిగా దాని నాణ్యాన్ని తెలిపే అధికార పత్రాన్ని పొందవలసినదిగా వర్తకులకు విజ్ఞప్తిచేస్తూ మొన్న ఇక్కడ జరిగిన తూర్పుగోదావరి జిల్లా వర్తక సంఘం సభలో తీర్మానించారు.

అపోరక శ్రీ ఏరోదకవట్టం అనుబంధవృత్తు తప్పక అట్టి పత్రాలను వర్తకులు వారినుంచి తీసుకొనవలెనని, అలా పత్రాలు ఇవ్వడానికి నిరాకరించిన టోకు వ్యాపారులవద్ద సరకు కొనుగోలుచేయ విరమించవలెనని కూడా తమ తీర్మానంలో బాడు వివరించారు.

అపోరక శ్రీ ఏరోదకవట్టం అనుబంధ విషయమై కోర్టులో రిట్‌పిటిషన్ దాఖలు చేయవలెనని సమావేశంలో నిర్ణయించారు. కన్వీనరు శ్రీ కె. రోశయ్య అధ్యక్షతన సమీప రాష్ట్రసంఘానికి అయిదు వందల రూపాయలు విరాళం పంపడానికి నిశ్చయించారు. తమ న్యాయమైన ఆందోళనను విస్తృత పరచడానికి సమావేశంలో నిర్ణయించారు.

సభకు శ్రీ పెమ్మగొండ వీరభద్రరావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ డి. ఎస్. శేషారావు ఆలివందనము తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి పెక్కుమంది ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

పామర్రులో గాంధి జయంతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పామర్రు, అక్టోబరు 7 —

కృష్ణాజిల్లా పామర్రులో గాంధి జన్మదినోత్సవాన్ని మండలి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బి. వీరాంజనేయులు పర్యవేక్షణంలో జరిగినది. జాతీయ జెండాలతో అలంకరించిన ఎడ్లబండిపై జాతిపిత గాంధి చిత్రపటాన్ని మేళతాళ వాయిద్యాలతో ఊరేగించారు.

శ్రీ గుణవర్తి నాగిరెడ్డి పతాకము ఎగురవేశారు.

విజయవాడ

లాల్‌బహదూర్ కాంగ్రెసు సేవాదళం కార్యాలయంలో బాపూజీ జయంతుత్సవాలు జరిగినవి. ఉదయం జాతీయ పతాకం ఆవిష్కరణ మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ చేశారు. ఉత్సవ చిత్రపటానికి శ్రీ పోతన వెంకన్న పూజలు చల్లారు. సీలంపు మిఠాయిలు పంచారు. శ్రీ కంచుపళ్ళ వర్మనాథం, శ్రీ లొట్టా కొండలరావు పాల్గొన్నారు. శ్రీ బస్వా అప్పన్న స్వామి అధ్యక్షతన కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగింది. ఆయుతులు శ్రీ పువ్వరపు కోటేశ్వరరావు, చాంద్రాణి పోతన్న, మంకర కనకారావు, ఉపన్యసించారు. శ్రీ కొత్తపేట సత్యనారాయణ అభివందనలతో కార్యక్రమం ముగిసినదిగా

జమీందగ్గుమిల్లి

జమీందగ్గుమిల్లి గాంధిజీ జన్మదినోత్సవాన్ని జరిపారు. మండలి కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కీతా సాంబశివుడు పర్యవేక్షించారు.

మోటూరు

ఇక్కడి జిల్లాపరిషత్తు హైస్కూలులో గాంధిమందిరి వద్దుల శ్రీ పంటూ కృష్ణమూర్తి అధ్యక్షతన గాంధీజయంతి జరిగినది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. హెచ్. కృష్ణమూర్తి స్వాగతం పలికారు. గ్రీష్మకుటీర్ ఆఫీసర్ శ్రీ సూర్యనారాయణ జాతీయ పతాకము ఎగురవేశారు. ప్రధానోపాధ్యాయుడు జెండా ఊరేగింపు, గ్రామ వీధులద్వారా కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థులలో వ్యాసరచన పోటీలు జరిగాయి. సభలో మోటూరు సర్పంచ్ శ్రీ కళుపాటాల గంగాధరరావు, సైదేవూరి సర్పంచ్ శ్రీ వల్లభనేని గోపాలకోటేశ్వరరావు, శ్రీ నారాయణస్వామి మాట్లాడారు.

పోలిశెట్టిపాడు

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా పోలిశెట్టిపాడులో గాంధిజయంతి తిరువూరు తాలూకా విషాలంధ్ర లోకకార్యక్షేత్రం. హరిజన సేవక్ సంఘం ఆధ్వర్యంలో జరిగినది. తిరువూరు సమితి అధ్యక్షులు శ్రీ కొర్రి పాపన్న వీరరావుపు ఉదయం జాతీయ పతాకావిష్కరణ కావించారు. సూత్రంయజ్ఞం జరిగినది. హరిజనవాడలో పరిశుభ్రంగా వుంచు ఇండ్లకు బి. డి. ఓ. శ్రీ వెంకటేశ్వరరావు బహుమతులిచ్చారు. సమష్టి విందు జరిగినది. సాయంత్రం ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక సంఘం కార్యదర్శి తిరువూరి వరప్రసాదరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీ మురుకుంట్ల వెంకటన్నయ్య, డాక్టరు మారేపల్లి సుబ్బారావు అస్పృశ్యతా నివారణ, మద్యపానపరిహారం మొదలగు విషయాలను గురించి మాట్లాడారు. శ్రీ అతుమూరి బాపిరెడ్డి వందన సమర్పణం కావించారు.

వేల్స్‌మన్ ఉద్యోగుల యూనియన్‌ల సంయుక్త కార్యాచరణ సంఘం అక్టోబర్ ఆరవ తేదీన ఒక ప్రకటన చేస్తూ, కడచిన పక్షం రోజులుగా కలకత్తా, ఢిల్లీ ఎరియన్ ప్రచురణ విభాగములకు దారి తీసిన పంపిణీకి బాధ్యత మేనేజిమెంట్ దేనని అరోపించినట్లు న్యూఢిల్లీ వార్త.

రాజోలు వేదపరిషత్తు వార్షికోత్సవం

పండితులకు సత్కారం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజోలు, అక్టోబరు 7—గౌతమీ పుష్కర పాఠశాల ఆధ్వర్యాన ప్రతి సంవత్సరం జరిగే వేద పరిషత్తు వార్షికోత్సవం ఇక్కడి శ్రీ వీరభద్రపురమందిరంలో మొన్న దిగ్విజయంగా జరిగినది. ఉదయం శ్రీ ఉమా లింగేశ్వరస్వామి ఆలయంలో పూజ, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు.

పండితులకు శ్రీయుతులు సుబ్బావల్లి సూర్యనారాయణమూర్తి, వత్తిరాజు రామచంద్రుడు, మైలవరపు పురుషోత్తం పతకములు ప్రదానం చేశారు.

మధ్యాహ్నం పురమందిరంలో శ్రీ బుజిమ అప్పన్నశాస్త్రి అధ్యక్షతన విద్వత్సభ జరిగినది. పండితులు తమ విద్యాకౌశలం ప్రదర్శించారు. వేద విద్యార్థులను పరీక్షించిన పరీక్షాధికారులు, పండితులకు సన్మానాలు జరిపారు.

పరిషత్తు అధ్యక్షులు శ్రీ కప్పారి విజయసారథి. పాఠశాల కార్యనిర్వహణాధికారి శ్రీ పాలపూడి విశ్వేశ్వరరావు, మైలవరపు సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రభృతుల కార్యక్రమం నిర్వహించారు.

"దేవ మానవ ధర్మనిధుల నిక్షిప్త నిర్వహణ సంఘం"

మంగళగిరి, అక్టోబరు 7— "దేవాలయాలు, వాటికి సంబంధించిన ఆస్తులను దాతల ఉద్దేశ్యానుసారం వినియోగించక క్రీస్తీయ, ఎండోమెంటు బోర్డు దుర్వినియోగం చేస్తున్నారని అనిపిస్తూ, ఈ విషయంలో పనిచేయడానికి "దేవ మానవ ధర్మనిధుల నిక్షిప్త నిర్వహణ సంఘాన్ని స్థాపించినట్టు మొన్న దాని తొలి సమావేశంలో సంఘం స్థాపకులు శ్రీ జిలు వెంకయ్యనాయుడు తెలియజేశారు.

ప్రభుత్వంవారు, ప్రజలు దేవాలయాలను వ్యాపార సంస్థలుగా గాక, మనిత ప్రార్థనా మందిరాలుగా గుర్తించవలెనని, సిద్ధాంత సంఘం సూచన పట్టికను రద్దుచేయవలెనని శ్రీ కర్లపూడి రామచంద్రరావు సభలో అభిప్రాయపడినారు. శ్రీ డి. వి. ఆర్. ఎస్. కృష్ణమాచార్యులు, శ్రీ అన్నం శ్రీకృష్ణారావు మాట్లాడారు.

శ్రీ శీతేపల్లి జగదీశ్వరశర్మను మంగళగిరి కన్వీనరుగాను, శ్రీ కాకా లక్ష్మీనరసి హరిశ్చంద్రప్రాంత ప్రతినిధులుగాను ఎన్నుకొన్నారు.

కాకినాడలో ఆధ్యాత్మిక గోష్ఠి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, అక్టోబరు 7. మొన్న ఇక్కడి సాహిత్యలహరి అధ్యయనాన్ని శ్రీ సోమసుందర్ అధ్యక్షతన కవితా గోష్ఠి జరిగినది. శ్రీయుతులు సోమసుందర్, మిరియాల రామకృష్ణ, నిడుమూరి రాజారావు, సోమంచి సూర్యనారాయణశర్మ తమ స్వీయ కవితలను వినిపించారు.

గోష్ఠిలో శ్రీయుతులు కొండవల్లి కోటేశ్వరమ్మ, పిండుల సుశీలాదేవి, శ్రీయుతులు జాషికి జాని, లంకపాటి వెంకటస్వామి, మూలకొండ శ్రీహరిరావు ప్రభృతులు పాల్గొన్నారు.

ఎమారెశాలలో అంతకముందు వి. వి. రామస్వామి అయ్యర్, అయ్యరి విశ్వేశ్వరరావు వృత్తిపరి వంతాన వెలిబుచ్చారు.

సాహితీ సమితి

సిరిసిల్ల స్థాపన

సిరిసిల్ల, అక్టోబరు 7 —మొన్న ఇక్కడి సాహిత్యాభిమానులు స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సమావేశమై "సాహితీ సమితి"ని స్థాపించారు. కార్యవర్గ అధ్యక్షులు శ్రీ కె. భూమయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ బి. సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎల్. ఎస్. కనకరత్నం, సహకార్యదర్శులు: శ్రీ సి. హెచ్. రాజలింగం, శ్రీ జి. చంద్రమౌళి, కోశాధికారి: శ్రీ జి. రాములు; మరి కొన్ని సభ్యులు గురువు సభ్యులు.

ఇలివట్టం పదిపై నలభైలక్షల వ్యయంతో వంతెన నిర్మించే పథకంపై కేంద్రప్రభుత్వంతో సంప్రతింపులు జరపుతున్నట్లు కాలికట్ వార్త.

ధరలనుబట్టి

సంపుటిత

గన్నవరం తాలూకా ఉద్యోగుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తరిగొప్పుల, అక్టోబరు 7— కృష్ణాజిల్లా గన్నవరంలో కేంద్ర సంఘాల ఆదేశపు పారం అయిదవ తేదీ సాయంత్రం తాలూకా సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యాన నిరసన దినోత్సవం జరిగినది. సుమారు అయిదు వందలమంది వివిధ వర్గాల ఉద్యోగులు ఊరేగింపులో పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో ఎన్.జి.ఓ. సంఘం ప్రెసిడెంటు శ్రీ ఎం అబ్రహాం అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది.

అకాశాన్నంటుతున్న ధరలతో జీవితాలు తీరాలతో సతమతమవుతున్న స్థితిలో కనీస భత్యాన్ని వస్తువుల ధరల ప్రస్తుత సూచికతో సమానంగా పెంచవలెనని కోరుతూ శ్రీయుతులు హరినారాయణ, కె. పి. ఆర్. వ్రణకర్, దబ్బు. వెంకటేశ్వరరావు, వాడ్రేవు సీతారామారావు, డి. రాదువ, నాగభూషణం శర్మ ప్రభృతులు ప్రసంగించారు.

తమ కనీస కోర్కెలను అంగీకరించవలసినదిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

కరీంనగర్ జిల్లాలో స్టార్చ్ ఫ్యాక్టరీ

వరంగల్లు, అక్టోబరు 7— కరీంనగర్ జిల్లాలో త్వరలో స్టార్చ్ ఫ్యాక్టరీని నిర్మించనున్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ పి. బి. రావు నేడిక్కడ పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ ఆ ఫ్యాక్టరీని సహకార రంగంలో కరీంనగర్‌లో గాని హుజూరాబాద్‌లో గాని నెలకొల్పడం జరుగుతుందని తెలిపినారు.

ఈ ఫ్యాక్టరీకి మొక్కజొన్నలు అవసరమని పేర్కొంటూ కరీంనగర్ జిల్లా మొక్కజొన్నలకు ప్రసిద్ధి అని అయన అన్నారు.

కరీంనగర్ జిల్లాలో ఈ సారి వరిసేల ఎకరాలలో హైబ్రిడ్ మొక్కజొన్నను వేశారని, మరికొంతసేల ఎకరాలలో మామూలు మొక్కజొన్న వంట వేశారని అయన అన్నారు.

చిత్తనాల సరఫరా సక్రమంగా వున్న పక్షంలో ఇంకా ఎక్కువ భూమిలో మొక్కజొన్న వంటి పంటను వేయవలసి అయన అన్నారు.

కరీంనగరం జిల్లా ప్రజారోగ్య శాఖ సంఘ సమావేశం

కరీంనగరం, అక్టోబరు 7 — ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం కరీంనగరం జిల్లా శాఖ వార్షిక సాధారణ సభ్యుల సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. సమావేశానికి శ్రీ ఎ. వి. వి. ఆర్. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

హెల్త్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలను అధికం చేయాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్‌ను కోరుతూ ఈ సమావేశంలో తీర్మానించారు.

ఈ కింది వారిని కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ డి. వి. శేషయ్య, ఉపాధ్యక్షులు: కుమారి సుశీల శామ్యూల్, కార్యదర్శి శ్రీ ఎం. దశరథరెడ్డి, కోశాధికారి: శ్రీ ఎం. మాధవులు.

రైస్‌మిల్లు యజమానికి జరిమానా

బాపట్లగూడెం, అక్టోబరు 7—భాపట్లా తేరవి 80 క్వింటాల్స్ ఉప్పుడు బియ్యాన్ని కలిగివున్న నేపథ్యంలో గోలమ్ రైస్‌మిల్లు యజమానికి 1500 రూపాయలజరిమానా లేదా తరుమాసాల కఠిన శిక్షను విధిస్తూ స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ శ్రీ ఇ. ఎల్. భగీరథరావు మొన్న తీర్పు చెప్పారు.

18 క్వింటాల్స్ అక్రమపు బియ్యాన్ని అక్రమంగా కలిగివున్న నేపథ్యంలో విస్తర గ్రామానికి చెందిన ఒక బియ్యం వర్తకుడికి మూడు వందల రూపాయల జరిమానా లేదా మూడు మాసాల కఠిన జైలుశిక్షను విధించారు.

ఈ రెండు కేసులను స్పెషల్ ఇంచార్జ్ పోలీసులు ఆహారధాన్యాల వర్తకులపై చెప్పిన ఉత్తరువులకింద నమోదు చేశారు.

సర్కారు ఎక్స్‌ప్రెస్ అపడాన్కై సత్యాగ్రహం

పొన్నూరు, అక్టోబర్ 7— రైల్వే అధికారి దాని అధికారులను రెండుసార్లు భయపెంచి అక్టోబర్ రెండవ తేదీ నుంచి సర్కార్ ఎక్స్‌ప్రెస్ రెండు నిముషాలు ఆగకుండ దరి వాటి ఇచ్చ[illegible] అస్తున్నారని పొన్నూరు[illegible] రైల్వే ఉపయోగదారుల సభ, కార్యవర్గ సభ్యులు శ్రీ అంగాడి ప్రభుపాణి పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. తెనాలి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఈ విషయాన్ని వ్యతిరేకించారని ఆయన వివరించారు. విజయవాడ ఎ. టి. ఎస్. కూడా సర్కారు, ఎక్స్‌ప్రెస్ ఇక్కడ ఆగడానికి తేదీ ఏదీ నిర్ణయించలేదని అయన పేర్కొన్నారు. రైల్వే అధికారి తమకు ఈ సమస్యను సరిగా వివరించకుండా ముందు నిర్ణయించిన ప్రకారం అక్టోబరు పదవతేదీనుంచి శాంతియుత సత్యాగ్రహం చేస్తారని శ్రీ ప్రభుపాణి వివరించారు.

నిడుదవోలులో ఇంజినీరింగ్ కాలేజీ స్థాపనకు కృషి

అయిదు లక్షలు విరాళమివ్వడానికి పారిశ్రామికవేత్త శ్రీ వి. రామకృష్ణ సంసిద్ధత

మరొక పది లక్షల రూపాయలు రైతులనుంచి వసూలుకు శ్రీ బాపినీడు సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నిడుదవోలు, అక్టోబరు 7—

నిడుదవోలులో ఇంజినీరింగ్ కాలేజీని స్థాపించడానికి అయిదు లక్షల రూపాయలు విరాళ మివ్వగలమని ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ వెంగళూరి రామకృష్ణ తమ సంసిద్ధతను తెలియపరచారని నిన్న ఇక్కడ శాసనసభ్యులు శ్రీ అల్లూరి బాపినీడు చెప్పారు.

చెరకు రైతుల నుంచి టన్నుకు రూపాయి చొప్పున వసూలుచేస్తే రెండు సంవత్సరాలలోనే మరి పది లక్షల రూపాయలు సమకూరగలవని శ్రీ పున్నయ్య సూచించినట్లు కూడా అయన తెలుపుతూ, వర్తకులు, ప్రముఖ తగు సహకారం అందిస్తే నిడుదవోలులో ఇంజినీరింగుకాలేజీని అనతికాలంలోనే నెలకొల్పగలమని తమ అభిప్రాయం వెలిబుచ్చారు.

కొవ్వూరు, పోలవరం తాలూకాలను కూడలి అయిన నిడుదవోలులో ఇంజినీరింగు కాలేజి అవసరతను శ్రీ బాపినీడు వివరించి, రాగల్లు సమీపాన ఒక పెద్ద పర్యాటకస్థలం కూడా నెలకొల్పవలసినదిగా తాను శ్రీ వెంగళూరి రామకృష్ణను కోరినట్లు తెలియచేశారు.

స్థానిక గౌతీశంకరుని సభలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. పబ్లిక్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఎ. సత్యనారాయణరావు కూడా సమావేశానికి హాజరయారు.

ధర్మసంస్థానికి పది వేలు విరాళం

నిడుదవోలు, అక్టోబర్ 7 — నిన్న ఉదయం ఇక్కడి గౌరీశంకరుని పత్రం లో కోవ్వూరు తాలూకా నియ్యపు మిల్లు యజమానులు, నియ్యపు వర్తకులు కలసి ఏలూరులోని జిల్లా అనుపత్రి సమీపాన ఒక ధర్మసంస్థ నిర్మించడానికి మూడువేలరూపాయల పదివేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యంకు అందజేశారు. పత్రకు ఎగ్జిక్యూటివు ఇంజనీరు శ్రీ ఎ. సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

శ్రీ కొత్తపల్లి రామారావు మిల్లు యజమానులు, వర్తకుల తరపున వినతిపత్రం సమర్పించారు. సభలో శ్రీ ఎన్. వి. వి. ఆర్. ఆంజనేయులు మాట్లాడుతూ, గ్రామంలో అన్ని వసతులకల ప్రభుత్వం అనుపత్రిని నెలకొల్పవలసినదిగా కోరారు. కార్యనిర్వాహక సభ్యులు శ్రీ అల్లూరి బాపినీడు కూడా మాట్లాడారు.

కలెక్టరు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, పెద్దేరు కిరిసుంచికూడా నీటిసమీకరణకు సహాయం చేయగలమని వాగ్దానం చేశారు. అసిస్టెంటు గ్రైన్ సర్వేయింగ్ ఆఫీసరు శ్రీ గూడా వివరించారు. తుదివచనాలతో సభ ముగిసినది.

"నవంబరు 15 వ తేదీ నుంచి ఫుడ్‌కార్పొరేషన్‌కు నియ్యం ఇవ్వం"

నిడుదవోలు, అక్టోబరు 7—నిడుదవోలు, నరసర ప్రాంతాలకు ఫుడ్ కార్పొరేషన్ నియ్యం సరఫరా చేయడంపేత ప్రజలు అసహనంగా కిలోకి 17 పైసలు అదనంగా చెల్లించుకోవలసి వస్తున్నదని, ఫుడ్‌కార్పొరేషన్ నియ్యానికి బదులుగా మిల్లుల్లో నుంచి నేరుగా ప్రజలకు, మిల్లుల వద్ద వర్తకులకు తక్కువ ధరకు నియ్యాన్ని సరఫరా చేసేటట్లు చూడవలెనని నిన్న ఇక్కడ ప్రజా సంఘాల తరపున శ్రీయుతులు ఎన్. వి. వి. ఆర్. ఆంజనేయులు, టి. వి. రత్నం, సూర్యయ్యకాపు కలెక్టరుకు విన్నవించారు.

జిల్లా కలెక్టరు వారికి సమాధానం ఇస్తూ నవంబరు 15 వ తేదీ నాటికి కొత్తపంట ధాన్యం రాగలదని, అందుచేత నవంబరు 15 వ తేదీ నుంచి ఫుడ్ కార్పొరేషన్ నియ్యం ఆపుచేసి, మిల్లుల నుంచి నేరుగా ప్రజలకు అమ్మేటట్టు చూడగలమని చెప్పారు.

విజయవాడ ప్రార్థన సమాజం సమావేశం

విజయవాడ, అక్టోబరు 7 రెండవ తేదీన ఇక్కడి బ్రహ్మ ప్రార్థన సమాజ సభ్యుల సమావేశంలో శ్రీ ఎన్. వి. గ్రీగ్ అధ్యక్షతన బ్రహ్మ సమాజ సభ్యుల సమావేశమయారు. బ్రహ్మ సమాజ ట్రస్టీ డాక్టరు దక్షిణామూర్తి తర్క శాంతికి శ్రీ మూదిరెడ్డి గోవిందరావు ప్రార్థనలు జరిపారు. అంతకుముందు జాతి పిత మహాత్మాగాంధి, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతోత్సవ సందర్భంగా సమావేశాలు జరిపినట్లు ఘటించారు.

వీరవల్లిలో కుటుంబ నియంత్రణ శిబిరం

తరిగొప్పుల, అక్టోబరు 7 — కృష్ణాజిల్లా గన్నవరంమండలి ఆధ్వర్యాన పెదఅవుటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసరు, నిమ్మంటి శేషప్రోలు సమీపాన గల వీరవల్లిలో తొమ్మిదవ తేదీన "లూప్" బిగించే నిమిత్తం శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. లూప్ ధారణ పొందేవారికి సమితి ప్రాంతానికి చెందిన వారికి ఛార్జీలు, ఒకరోజు భత్యం ఇస్తారు.

తక్షణమే పరిష్కారం

ప్రదేశ్ ఫెడరేషన్ కార్యదర్శి ప్రభుత్వానికి విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 7— ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఈ కింది ప్రకటన చేస్తున్నారు.

విద్యార్థి సమస్యలను పరిష్కరించడానికి విద్యామంత్రి, విద్యార్థి నాయకులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. ఈ విధంగా చేయడానికి హోం మంత్రి శ్రీ నండా తరఫున్నిస్తున్నారు. దీనికి బదులుగా దేశంలోని అన్ని యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు, వివిధ రాష్ట్రాల పోలీసు అధికారుల సమావేశాన్ని జరపడానికి నిశ్చయించారు.

స్వతంత్రం పొంది 20వ సంవత్సరం గడుస్తూ బ్రిటిష్ విద్యావిధానాన్ని ప్రభుత్వం మార్చలేదు విద్యార్థులు స్కూలు ఫీజులు, అధికధరలను, విద్యావిధానంలో ప్రాథమిక మార్పులు లేకపోవడాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో వరంగల్లులో మాదిరిగా వివిధ విద్యాసంస్థల అధికారులు గుత్తాధిపత్యం చల్ల పరిస్థితులను విషమింప చేస్తున్నారు.

మధ్యప్రదేశ్ విద్యార్థులు వారి న్యాయమైన కోర్కెలకై ఆందోళన చేస్తున్నారు. లక్నో విద్యార్థులుకూడా ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్నారు. విద్యార్థి ఆందోళనలకు మా సానుభూతులను తెలుపుతున్నాము.

"కవిరాజు పత్రిక" 13 వ వార్షికోత్సవం

విజయవాడ, అక్టోబరు 7— ఆయుర్వేద ప్రచారం చేయడానికి స్థాపించిన "కవిరాజు పత్రిక" 13 వ వార్షికోత్సవం ఇటీవల ఇక్కడ జరిగినది. సభకు శ్రీ అప్పుమిల్లి పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీ మల్లెల శ్రీరామమూర్తి సభను ప్రారంభించారు. పత్రిక సంపాదకులు శ్రీ మోహన్ స్వాగతం పలికారు. పత్రికా నిర్వహణలో విస్మృతప్రత్రికలుగల సాధకబాధకాలు శ్రీరామమూర్తి వివరించి పాఠకులకోర్కెలు మరింత లక్ష్యంకావడం అవసరమన్నారు.

శ్రీయుతులు అప్పుమిల్లోడు గోపాలరావు, డాక్టరు హనుమంతరావు, డాక్టరు అప్పల నరసయ్య పాత్రుడు, డాక్టరు నాగభూషణం, డాక్టరు అప్పారావు మొదలైనవారు ప్రసంగిస్తూ శ్రీ మోహన్ పత్రికా నిర్వహణను అభినందించారు.

ఈ సందర్భంగా వృద్ధ వైద్యులు శ్రీ దాసరి కోటయ్యదాసును శ్రీ మోహన్ సన్మానించారు.

మంటాడలో "తైచుంగ్ నేటివ్ - 1" రాలుబడి

మంటాడ, అక్టోబరు 7— కృష్ణాజిల్లా మంటాడలో ఈ సంవత్సరం వందాయతీ సత్యాలు శ్రీ కోటారి రామచంద్రరావునాయుడు "తైచుంగ్ నేటివ్- 1" వరివంగడాన్ని రెండెకరాల పని వెంట్లలో ఉత్పత్తి, ఎకరాకు 92½ బస్తాలు రాలుబడి వచ్చినది.

"తైచుంగ్ నేటివ్ - 1" వంగడం పట్ల ఈ ప్రాంతం రైతులు అధికాసక్తిని కనబరుస్తున్నారు.

పల్లెలు పట్టేలు

రేపల్లె : డాక్టరు తటవర్తి శ్రీరామచంద్రమూర్తి ఉన్నతవిద్య నభ్యసించడానికి అమెరికా వెడుతున్న సందర్భంలో మొన్న ఇక్కడి శ్రీనివాసా మెడికల్. స్టోర్స్ మూర్తుగారు తటవర్తి రామమోహనరావు దర్బారులో అల్పాహారసంతు జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు రేపల్లె జడివన్ మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ బి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సభకువచ్చు ప్రముఖులు డాక్టరు శ్రీరామచంద్రమూర్తికి తమ శుభాకాంక్షలు అందచేశారు. శ్రీ పి. పేరయ్యగుప్తా అభివందనలతో సభ ముగిసినది.

పెద్దాపురం : రంగంపేట పంచాయతీ పరిధిలో రెండున్నర సంవత్సరాలపాటు పశుగణ వివరణ కార్యాధికారిగా పనిచేసి పదవీ విరమణ అయి వెడుతున్న డాక్టరు ఎం. ఎస్. మార్తాండరావు నాగవ రేపేవ రంగంపేటలో పనిచేసిన ప్రెసిడెంటు శ్రీ పుండరపల్లి వీరవెంకటకృష్ణప్రసాదరావు అధ్యక్షతన వీడ్కోలు సత్కారం జరిగినది. వి. డి. ఓ. శ్రీ మహమ్మద్ జిమూవుల్లా సభను ప్రారంభించారు. సమితి మేనేజరు శ్రీ కేశా రామచంద్రరావు, వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ వాలివ అచ్యుతరామయ్య, ముఖ్యసేవిక సమారి మూరపునేని విమల, గుమస్తా శ్రీ మాతా నల్లయ్య ఉపన్యసించారు. సమితి నిధ్యాది తమకు చేసిన సత్కారానికి డాక్టరు మార్తాండరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

రాజోలు : పంచాయతీ సమితిలో సమారు పంచవర్షం నుంచి వి. డి. ఓ.గా పనిచేసి పెన్షనరియేటు అయిన శ్రీ వి. వి. సత్యనారాయణమూర్తి, పెదర్నూరి డాక్టరుగా పనిచేసిన శ్రీ హనుమంతరావు, యు. డి. సి. శ్రీ భూసరపు అప్పారావు జరిపి తందర్భంగా సమితి కార్యాలయంలో వీడ్కోలు సభ జరిగినది. సమితి ప్రెసిడెంటు శ్రీ మంగెన గోపాలం అధ్యక్షత వహించారు. సహకార శాఖ విస్తరణాధికారి శ్రీ సూర్యనారాయణ, హెడ్ గుమాస్తా శ్రీ సిద్దరు, పిలేజి లెవిక్ వర్కరు శ్రీ వీరంగెట్టు, శ్రీ యర్రాప్రగడ సత్యనారాయణమూర్తి ప్రభృతులు మాట్లాడారు. సన్మానితులు ఉచితరీతిని ప్రత్యుత్తర మిచ్చారు.

పెదరాపూరు : ప్రాంతీయ ప్రాథమిక ఉపాధ్యాయ సమాఖ్య కేంద్ర సమావేశంలో, ఇటీవల అకాల మృతిచెందిన ప్రముఖ విద్యావేత్త శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తికి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యదర్శి శ్రీ రామినేని అన్నపూర్ణయ్య తదితర మిత్రులు శ్రీ ఎ. జి. కె గుణగణాలను, ప్రజల కోసం, బహుముఖ సేవలను తగ్గించారు. కీర్తిశేషుని కుటుంబానికి సానుభూతి తంతేలాన్ని సంపారు.

వందిగామ : రజక జన సేవా సంఘం సర్వసభ్య సమావేశం పంచాయతీ సభ్యులు శ్రీ కానూరి వీరాస్వామి అధ్యక్షతన మొన్న జరిగినది. వందిగామ పంచాయతీ ఏరియాలో పుట్ట చెట్టును మరమ్మత్తు చేయించి రజక సంఘానికి ఇవ్వవలెనని. దాని ప్రక్కనేవున్న బండలలో కొంత స్థలాన్ని తమ్మలు అర వేసుకోడానికి కేటాయించి, ఒక షెడ్డు నిర్మించి ఇవ్వవలెనని పంచాయతీని కోరుతూ తీర్మానించారు. జాంద్రేపై విధించే పూర్తి పన్నును రద్దు చేయవలెనని కూడా వీరు తీర్మానించారు. శ్రీ గోనెల పెదనాగయ్య సందర్భ సమర్పణంతో సమావేశం జయప్రదంగా ముగిసినది.

భద్రాచలం : చీమకుర్తిలో వరియ కులవర్గ కమిటీ సమావేశం జరిగినది. ప్రాథమికుల దగ్గర వుండే పర్గస్సుల లోపాలోపాలను తక్కడిడ్డి, కావలసిన అదనపు సౌకర్యాలను సాధించుకొనడానికి ఉపసంఘాన్ని నిర్ణయించారు. అధ్యక్షులు: శ్రీ కె. టి. వెంకటస్వామిరాజు, కార్యదర్శి: శ్రీ వి. వి. రమణరాజు, సభ్యులు: శ్రీయుతులు వి. రత్నరాజు, వి. రాజారావయ్య, యువ్వ గురిరావయ్య, బండారు రాముడు. శ్రీ కాల్వ కాంతయ్య వందనకార్యాలాపాలతో సభ ముగిసినది.

'కళా సేవా సమితి'

నల్గొండలో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్గొండ, అక్టోబరు 7— మొన్న ఇక్కడ శ్రీ మెరిశెట్టి సత్యనారాయణ కళా సేవా సమితికి ప్రారంభోత్సవం చేస్తూ జిల్లాలో అనేక కళా సంస్థలను నెలకొల్పి కళోపాసకులను ప్రోత్సహించవలెనని ఉద్బోధించారు. జిల్లాలో ప్రథమంగా ఏర్పడిన ఈ సంస్థ పురోభివృద్ధికి అందరు కృషి సలుపవలెనని అయన కోరారు.

సభకు కానమ సంచాలకులు శ్రీ శంకరరావు అధ్యక్షత వహించారు. కళాసేవా సమితి అధ్యక్షులు శ్రీ టి. కనకసింహాచార్యులు సంస్థ ఆదర్శాలను వివరించారు. కళాసేవా సమితి ప్రారంభోత్సవంలో కొద్దిసేపు శ్రీ మెరిశెట్టి సత్యనారాయణ ఔచిత్యాన్ని కొనియాడారు. కళాసేవాసమితి ఉపాధ్యక్షులు శ్రీ జి. పాపయ్య వందన సమర్పణం చేశారు.

డాక్టర్ వి. ఎస్. శాస్త్రికి విజయవా

మార్కెట్ వార్తలు

అక్టోబర్ 7

[illegible]	310 [illegible]
[illegible]	175 [illegible]
[illegible]	230.00
[illegible]	370.00
అమలాపురం పాతవి	350.00
కొత్తవి	275.00

బులియన్ మార్కెట్

[illegible]ంది 1 కిలోగ్రాము	351.00
,, 10 గ్రాములు	3.60
[illegible] దినుసులు	
[illegible]	76.02
[illegible]	63.45
[illegible] దినుసులు	
[illegible]	29.25
పసుపుగడ్డ (కిలో)	37.25
అపరాలు	
కందులు 100 కిలోగ్రా	73.00
మినపబుడ్డ	120.00
పెసలు	97.50
శనగలు	145.00
వేరుశనగపప్పు	410.50
వేరుశనగపప్పు (పాతది)	193.75
వేరుశనగకాయ (కొత్తది)	73.25

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, అక్టోబర్ 7

[illegible]	403.00
అముదంనూనె	330.00
వేరుశనగపిండి	43.50
వేరుశనగపప్పు	158.00

హైదరాబాద్

[illegible] అక్టోబర్ 7

[illegible] 100 కి. గ్రా. లకు)

సమిశ	120.00 124.00
కందులు	80.00 88.00
ఎర్రకందులు	75.00 82.00
పెసలు	96.00 103.00
మినుములు	114.00 118.00
శనగలు	155.00 162.00
నల్ల ఉలవలు	85.00 90.00
తెల్ల ఉలవలు	80.00 82.00
నెల్లం	55.00 80.00
తైదలు	61.00 63.00
మిర్చి	480.00 725.00
చింతపండు	125.00 175.00
నువ్వులు (ఎర్రవి)	180.00 185.00
ఉల్లిగడ్డలు	44.00 54.00
కుసుమలు	125.00 128.00
నువ్వులు (తెల్లవి)	190.00 240.00
వ్రత్తిగింజలు	74.00 84.00
పెద్ద కందిపప్పు	118.00 118.00
[illegible]ందిపప్పు	105.00 107.00
[illegible]పప్పు	115.00 128.00
[illegible]	180.00 255.00
[illegible]రాయి (కొత్తది)	100.00 108.00
ఇలాచి పచ్చబంగ (పెద్దవి)	250.00 255.00
ఇలాచిపచ్చబంగ (చిన్నవి)	160.00 178.00
అముదాలు	130.00 131.00
మిరపపప్పు	148.00 154.00
గోధుమలు	135.00 150.00
ఎర్ర గోధుమలు	100.00 105.00
మక్కగోధుమలు	125.00 130.00
పెసరపప్పు	130.00 135.00
పచ్చకు నూనె	43.00 —

బర్మా, సింహళం భారతీయులకు పునరావాసం

రామగుండంలో వెయ్యిమందికి ఏర్పాటు చేయడానికి నిర్ణయం

కరీంనగర్, అక్టోబరు 7— కరీంనగర్ జిల్లా రామగుండం పారిశ్రామిక కేంద్రం దగ్గర నెలకొల్పుతున్న ఫెర్టిలైజర్ పట్టణంలో బర్మా, సింహళం దేశాల నుంచి వచ్చిన ఉత్తర వెయ్యిమంది కాందిశీకులకు పునరావాస సౌకర్యం కలుగజేయబడుతుందని తెలుస్తున్నది.

జిల్లా కలెక్టర్ శ్రీ పి. వి. రావు ఈ విషయాన్ని పత్రికల వారికి వెల్లడిస్తూ ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 60 నుంచి 65 లక్షల వరకు సహాయం చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 600 ఎకరాలు మంజూరు చేసిందని అన్నారు.

60-70 లక్షల వ్యయంతో రామగుండంలో కోవలేటివ్ స్పిన్నింగ్ మిల్సు నెలకొల్పడం జరుగుతుందని ఆయన అన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం చేసే ధనం కింద పది లక్షల రూపాయలు చెల్లిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం మొత్తం వాటాల్లో 51 శాతం చేసుకొంటుందని ఆయన అన్నారు. మిగిలిన ధనాన్ని స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, సహకార సంఘాలు, వ్యక్తులు పూర్తి చేస్తారు. ఈ మిల్లులో సుమారు 800 మంది వర్కర్లకు ఉద్యోగావకాశాలు వుంటాయి.

త్వరలో జపాను నుంచి నష్టపోయి కామన్వెల్త్ దేశాలను సౌకర్యమైన వ్యవసాయదారులకు పంపిణీ చేయడానికి మైసూరు ప్రభుత్వం తగు చర్యలు తీసుకొన్నట్లు వెల్లడిస్తూ వార్త.

ఎం. ఆర్. ఎ. కేసు

మైసూరు హైకోర్టు

రాజ్‌మోహన్ గాంధి పిటిషన్‌పై విచారణ వాయిదా

బెంగుళూరు, అక్టోబర్ 7— ఎం. ఆర్. ఏ. నాయుడు రాజ్‌మోహన్ గాంధి దాఖలు చేసిన రిట్‌పిటిషన్ విచారణను అక్టోబర్ 10 వ తేదీకి వాయిదా వేస్తూ మైసూరు హైకోర్టు డివిజన్ బెంచి ఉత్తర్వు చేసింది.

మిస్ ఉషా చండీరామ్, మిస్ జానకీ వరదన్‌లను ఎం. ఆర్. ఏ. పద్మనాభుడుగా పేర్కొంటూ వారిని నిర్బంధం నుంచి విడుదల చేస్తూ ఉత్తర్వు చేయాలని శ్రీ గాంధి తన పిటిషన్‌లో కోరారు.

ఈ ఇద్దరు యువతులను కోర్టు ముందు హాజరు పరచాలని తండ్రులను ఆదేశిస్తూ లోగడ జారీచేసిన నోటీసులను అందజేయనందున తిరిగి వారికి నోటీసులు పంపాలని కోర్టు ఉత్తరువు చేసింది.

ప్రతివాదులలో ఒకరి ఇంటి తలుపు మూసివేసివున్నట్లు, మరొకరు మైసూరు వెళ్ళినట్లు కోర్టుకు తెలియపరచారని న్యాయమూర్తి శ్రీ హెగ్డె చెప్పారు.

ప్రతివాదులను కోర్టు తన ఆజ్ఞాబద్ధులను చేయజాలదన్న అభిప్రాయం కలదని న్యాయమూర్తి అన్నారు.

తండ్రులతో, మహిళలకు మధ్య వైమనస్యాన్ని కలిగించడం తమ ఉద్దేశం కాదని, వారికి మరొక సారి అవకాశం ఇవ్వగలమని, వారు నోటీసులకు బద్ధులు కాకపోతే తీవ్ర చర్యతీసికొనే విషయాన్ని తాము ఆలోచించగలమని న్యాయమూర్తి ప్రకటించారు.

ప్రస్తుతం నగరంలోవున్న ఎం. ఆర్. ఏ. పద్మనాభుడ్ని కొందరు పోలీసులు వెళ్ళించి జాడలు తెలుసుకుంటున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు.

తాను నోటీసులను అంగీకరించలేనని న్యాయమూర్తి వ్యాఖ్యానించినప్పుడు లిఖిత పూర్వకమైన ప్రశ్నలను సమర్పించగలమని [illegible] చెప్పారు.

ఎ[illegible] ఏ[illegible]కుపై వ్యతిరేకంగా నల్లజెండా ప్రదర్శన

మునిసిపల్ కార్పొరేటర్ శ్రీ వి. నాగరాజ్ నాయకత్వాన కొందరు వ్యక్తులు నిన్న ఉదయం మైసూర్ హైకోర్టుకు ఎం. ఆర్. ఏ. నాయకుడు శ్రీ రాజ్ మోహన్ గాంధి వచ్చిన సమయం ఆయనకు వ్యతిరేకంగా నల్లజెండాప్రదర్శన జరిపారు. వారు "ఎం. ఆర్. ఏ. వద్దు" అని నినాదాలు చేశారు.

పోలీసులు తమను నిరోధించగా, వారు ఆ ప్రాంతంలో తిరుగాడుతూ వుండి, కోర్టు నుంచి శ్రీ గాంధి వెనుతిరిగి వచ్చినపుడు తిరిగి నినాదాలు చేశారు. శ్రీ గాంధి తన న్యాయవాదితోపాటు కారులో ఎక్కుతూ వుండగా ప్రదర్శకుల నల్ల జెండాలను, నల్లని రిబ్బన్ ముక్కలను వెదజల్లారు.

పోలీసులు వెంటనే అక్కడివచ్చి, కారుకు తగు రక్షణ కల్పించారు.

అంతకుముందు ప్రదర్శకులు ఎం. ఆర్. ఎ. పత్రిక ప్రతులు తగులపెట్టారు.

కైకలూరువద్ద ఐదు లారీల పట్టివేత

ధాన్యం, సల్ఫేట్ స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, అక్టోబరు 7 — కృష్ణాజిల్లా పట్నాయక్ అసిస్టెంట్ శ్రీ ఎన్. బాలాజీసింగ్ కైకలూరువద్ద నాలుగు లారీల ధాన్యాన్ని పట్టుకున్నారు. 68 బస్తాలలో 306 క్వింటాళ్ళ ధాన్యం వున్నట్లు కనుగొన్నారు.

కృష్ణాజిల్లా గ్రేయిన్ మర్చెంట్స్ అసోసియేషన్ శ్రీ వై. సీతారామమూర్తి కైకలూరులో మొన్న 110 బస్తాల అమోనియా సల్ఫేట్ గల లారీని పట్టుకున్నారు.

గన్నవరంలో శ్రీ కాకానికి సన్మానం

గన్నవరం, అక్టోబరు 7— కావలి పట్టణ శ్రీ కాకాని వెంకటరత్నంకు అక్టోబర్ తొమ్మిదవ తేదీన కృష్ణా జిల్లా గన్నవరంలో సన్మానం, ఊరేగింపు జరుగుతాయి. ఈ సభ దర్బారులో జరిగే పథకం కృష్ణా జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు. గన్నవరం నియోజకవర్గం తరపున కాంగ్రెసు అభ్యర్థి నిర్ణయించే విషయంకూడా ఈ సమావేశంలో చర్చ జరుగుతుందని శ్రీ వెంపాటి సీతారామయ్య తెలియజేస్తున్నారు.

విశాఖలో కెమెరా క్లబ్బుకు ప్రారంభోత్సవం

విశాఖపట్టణం, అక్టోబరు 7 — మొన్న ఇక్కడ కెమెరా క్లబ్బుకు రిహర్సల్ బోర్డు పట్టణ శ్రీ భగవాన్ దాసు ప్రారంభోత్సవం చేశారు.

క్లబ్బు కార్యదర్శి శ్రీ చౌదరి రాష్ట్ర ప్రభుత్వాన్ని పది వేల రూపాయల విరాళం కోరారు.

కృష్ణాజిల్లాలో ధాన్యం సేకరణ

బందరు, అక్టోబర్ 7— కృష్ణాజిల్లాలో గత నెల 20 వ తేదీనుంచి ఈ నెల రెండవ తేదీ వరకు 1,097 టన్నుల ఆహారధాన్యాన్ని సేకరించారు.



ఢిల్లీ వచ్చిన మలయా వాణిజ్య ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ బిడ్యోజమన్‌కు స్వాగతమిస్తున్న కేంద్ర మంత్రి శ్రీ మనూభాయ్ షా

చైనా ప్రమాదాన్ని అంచనా వేయడానికి నిపుణుల సంఘం

విదేశాంగ విధానంపై హైదరాబాద్ సదస్సు సూచన

హైదరాబాద్, అక్టోబర్ 7— ఉస్మానియా యూనివర్సిటీ, ఆసియా అధ్యయన సంస్థ సంయుక్తంగా "విదేశాంగ విధానం" మీద ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొన్న వక్తలు అంతర్జాతీయ నిరాయుధీకరణకు గట్టి కృషి చేయవలసిన అవసరాన్ని, అణుక్షిపణి శాంతి ప్రయోజనాలకే ఉపయోగించాలన్న భారత దేశ విధానాన్ని సమర్థించారు.

చైనా [illegible] మనకున్న ప్రమాదాన్ని సరిగా అంచనా వేసి అందుకు ప్రతిగా తీసుకోవలసిన చర్యలను గురించి ఎంతో ఇవ్వడానికి రక్షణ, విదేశాంగ శాఖలలో ఒక నిపుణుల సంఘాన్ని నియమించాలని ఈ సదస్సులో సూచించడం జరిగింది.

ఈనెల ఒకటవ తేదీన విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ పి. యస్. దూ ప్రారంభోత్సవం చేసిన ఈ సదస్సు పన్నెండింటితో సమాప్తమైంది.

ఈ సదస్సుకు రాజకీయ వేత్తలు, శాస్త్రవేత్తలు, వాణిజ్య ప్రతినిధులు, పాత్రికేయులు హాజరయ్యారు.

విదేశాంగశాఖకు చెందిన అధికారులు కూడ కొంతమంది ఈ సదస్సులో పాల్గొన్నారు.

అటవిధానాన్ని అవలంబించే ఇండియాకు దేశరక్షణ ఒక పెద్ద సమస్యగా తయారైందని, రక్షణభారం పెరగడం దేశ ఆర్థిక సుస్థిరతకు పెద్ద ప్రమాదాన్ని తెచ్చిపెట్టిందని ఈ సదస్సులో మాట్లాడిన అనేకమంది వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో పరిహద్దు వివాదాలను గౌరవప్రదంగా పరిష్కరించుకొడానికి ఒక వ్యవస్థ కృషిసాగిస్తూ, బాహ్య దురాక్రమణలకు ఎల్లప్పుడూ సర్వ సన్నద్ధంగా ఉండాలని వీరు అభిప్రాయపడ్డారు.

చైనా పాకిస్తాన్లతో మనకున్న వివాదాలు పరిష్కారానికి ఏకవాక్య పరిష్కారం సాధ్యంకాదని తగిన అవకాశాలు లభించినప్పుడు ఈ రెండు దేశాలతోను సరస్పర ప్రయోజనాలకు, ప్రతిష్టలకు భంగం వాటిల్లని పద్ధతిలో ఒప్పందం కుదుర్చుకొడానికి ప్రయత్నం జరగాలని ఈ సెమినార్ అభిప్రాయపడింది.

విదేశసహాయం మనకు అవసరమనే విషయాన్ని ఈ సదస్సు గుర్తించింది. అయితే ఆ సహాయం వ్యయం సమృద్ధికి దోహదం చేయని పక్షంలో మన స్వాతంత్ర్యానికి ప్రమాదం వాటిల్లగలదని హెచ్చరించింది.

అనేక చిన్న చిన్న దేశాలతో ఆర్థిక సంబంధాలు పెంచుకోవాలని ఈ సదస్సు సూచించింది.

ముడి పదార్థాలు, తయారైన వస్తువుల ధరలను న్యాయ సమ్మతంగా నిర్ణయించడం ద్వారా ప్రపంచ దేశాలలో పేద, ధనిక దేశాలమధ్యగల వ్యత్యాసాన్ని తగ్గించాలని ఈ సదస్సు అభిప్రాయపడింది.

శ్రీ ఎం. పి. నారాయణమీనన్ నిర్యాణం : మద్రాసులో అంత్యక్రియలు

మద్రాసు, అక్టోబర్ 7— నిన్న రాత్రి ఇక్కడ అస్తమించిన సుప్రసిద్ధ కేరళ జాతీయవాది శ్రీ ఎం. పి. నారాయణమీనన్‌కు నేటి ఉదయం ఇక్కడ సుంగంబాకమ్ శ్మశానంలో అంత్యక్రియలు జరిగాయి.

తమిళనాడు కాంగ్రెసు కమిటీ తరపున మలయాళం దినపత్రిక "మాతృభూమి" సంపాదకుడు శ్రీ కె. పి. కేశవమీనన్ తరపున శ్రీ మీనన్ భౌతికదేహంపై పుష్పగుచ్ఛాలు వుంచారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, అడ్వకేట్ జనరల్ శ్రీ మోహన్ కుమారమంగళం మున్నగు వారు శ్రీ మీనన్ గృహానికి వెళ్ళి ఆయన కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలియజేశారు.

నిల్లాడు శ్రీలతో సహా 112 మంది సెక్రటరీ పాఠశాలోపాధ్యాయులు అక్టోబర్ ఆరవ తేదీన 144 వ సెక్షన్‌ను ఉల్లంఘించి అరెస్టు అయినట్లు తంతక్తా వార్త.

లఘు పరిశ్రమలకు ముడిసరకుదిగుమతి

శ్రీ కామరాజ్ సూచన

మద్రాసు, అక్టోబర్ 7— అవసరమైన ముడిసరకును, లఘుపరిశ్రమల యజమానులు విదేశాలనుంచి సరాసరి దిగుమతి చేసుకొనడానికి అనుమతించాలని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ నిన్న ఇక్కడ సూచించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లఘు పరిశ్రమల సంఘం సంయుక్త ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ప్రదర్శనకు కాంగ్రెసు అధ్యక్షులు నిన్న ప్రారంభోత్సవం చేశారు. ప్రదర్శనను గిండీలో ఏర్పాటు చేశారు.

తన సూచనను గురించి కేంద్ర ప్రభుత్వం పరిశీలించగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

లఘుపరిశ్రమల ఉద్యమం గ్రామాలకు విస్తరించాలని శ్రీ కామరాజ్ సూచించారు. వ్యవసాయం ద్వారా లభించే ఆదాయానికి తోడుగా లఘుపరిశ్రమల ద్వారా మరికొంత ఆదాయం గ్రామీణ ప్రజలకు లభించే అవకాశం వుండగలదని ఆయన అన్నారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు.

లఘుపరిశ్రమల సహాయ సంస్థ

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. సంజీవయ్య స్వాగతం చెబుతూ లఘు పరిశ్రమల బోర్డు నిబంధనలను ప్రభుత్వం ఆమోదించినదని ప్రకటించారు. లఘు పరిశ్రమ నిర్వచనాన్ని మార్చారు.

భవనాలు, స్థలం మినహాయించి స్థిరాస్తి 7.5 లక్షల రూపాయల మేరకు వున్న పరిశ్రమలను లఘుపరిశ్రమగా ఇకముందు పరిగణిస్తారని ఆయన ప్రకటించారు.

లఘుపరిశ్రమలకు సహాయం చేసేందుకు జాతీయ పెట్టుబడి సంస్థ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తున్నదని, ఆ దిశగా నవంబరులో ఆ సంస్థ ఏర్పాటుకు తాము శక్తి వంచన లేకుండా కృషిచేయగలమని శ్రీ సంజీవయ్య హామీ నిచ్చారు.

యూనివర్సిటీ స్థాయిలో తెలుగు బోధన

రాష్ట్ర విద్యా వ్యవహారాల సలహా సంఘం ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 7—రాష్ట్ర విద్యా వ్యవహారాల సలహా సంఘం మొన్న ఇక్కడ సమావేశమై త్రిభాషా సూత్రం గురించి, కొఠారీ కమిషన్ చేసిన సిఫారసులను చర్చించింది.

యూనివర్సిటీ స్థాయిలో బోధనా భాషగా తెలుగును ప్రవేశపెట్టేవిషయమై సభ్యులు పరస్పర విరుద్ధాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

అయితే త్రిభాషా సూత్రం గురించి సభ్యులు వివిధ మైన అభిప్రాయాలను ప్రకటించారు. అయిదవ తరగతి వరకు బాలలకు ఒకే భాషలో మాత్రమే విద్యను బోధించాలని ఎక్కువ మంది సభ్యులు సూచించినట్లు తెలుస్తున్నది.

తరువాత అయిదవ తరగతిలోను, ఆరవ తరగతిలోను హిందీని గాని లేదా ఇంగ్లీషును గాని ప్రవేశపెట్టాలని వారు సూచించారు. ఈ భాషలను అయిదు ఆరు తరగతులలో కాకుండా నాలుగు ఆరు తరగతులలో ప్రవేశపెట్టాలని మరి కొందరు సభ్యులు సూచించారు.

ఒకటవ తరగతి, నాలుగవ తరగతుల మధ్య మాతృభాషను తప్ప ఇంకొక భాషను బోధించరాదని కొఠారీ కమిషన్ తన వివేచనలో పేర్కొన్నది.

అయిదునుంచి ఏడవ తరగతుల మధ్యనున్న దశలో హిందీ లేదా ఇంగ్లీషును ప్రవేశపెట్టాలని, ఎనిమిదవ తరగతినుంచి, అయిదవ తరగతిలో ప్రవేశపెట్టబడిన భాష కాకుండా వేరొక భాషను ప్రవేశపెట్టాలని కొఠారీ కమిషన్ సూచించింది.

ఆరవతరగతి నుంచి మాత్రమే ఇంగ్లీషును ప్రవేశపెట్టడం సాంకేతికపరమైనది. [illegible] ప్రవేశపెట్టినట్లయితే [illegible] 30 [illegible] మంది ఉపాధ్యాయులకు శిక్షణ [illegible] వ్యయవలసి వస్తుందన్న అనికారణం అభిప్రాయపడుతున్నట్లు కన్పిస్తున్నది.

ప్రసంగంలోని ఇతర భాషలలో విద్యాబోధనచేసే స్కూళ్ళు, కాలేజీలు వేర్వేరుగా వుండాలన్న కొఠారీ కమిషన్ సూచనను, ఈ సమావేశం అంగీకరించలేదు.

సెప్టెంబర్ నెలలో 25 మంది మరణాంతరం నేత్రదానం చేయడానికి అంగీకారాన్ని తెలిపినట్లు మదురై వార్త.

క్రీడాభూమి

డి. సి. యం. ఫుట్ బాల్ లో ఆంధ్రకు విజయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 7—నిన్న ఇక్కడ జరిగిన డి.సి.యం. "ఫుట్‌బాల్ టోర్నమెంట్ సెమీఫైనల్స్‌లో బొంబాయికి చెందిన మదర్‌లాల్ మిల్స్ జట్టును పంజాబుపోలీసును 2-1 తేడాతో ఓడించింది.

ప్రారంభంలో జరిగిన రెండు ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో హైదరాబాద్‌కు చెందిన ఆంధ్ర ప్రదేశ్ పోలీసు బెంగాల్ ఇంజనీరింగ్ గ్రూపును ఓడించింది,

కలకత్తాకు చెందిన మహమ్మదన్ స్పోర్టింగ్ లోకల్ లీగ్ చాంపియన్ జట్టు ప్రెసిడెంట్స్ ఎస్టేట్‌ను 1-0 తేడాతో ఓడించింది.

స్థానిక స్టేడియంలో అయిదు గంటల పాటు జరిగిన ఈ క్రీడోత్సవాలను చూడడానికి జనం క్రిక్కిరిసి పోయారు.

ఆంధ్రప్రదేశ్ పోలీసు, బెంగాల్ ఇంజనీరింగ్‌ల మధ్య తిరిగి ప్రారంభమైన ఆట ఆత్యద్భుతంగావుంది. ఆట జరిగిన 70 నిమిషాలూ బెంగాలు టీము అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించింది. కాని ఆంధ్ర జట్టు అంతకంటేపైన చేయగా అదడాన చివరకు అది ఓడిపోవలసి వచ్చింది.

ఆంధ్ర జట్టుకు చెందిన అఫుల్ సైద్ రైట్ బాక్సర్ రెండు గోల్స్ కొట్టి బెంగాల్‌పై విజయం సాధించాడు.

ఆంధ్ర ప్రదేశ్ పోలీసు జట్టు తరువాత జలంధర్‌కు చెందిన లీడర్స్ క్లబ్ జట్టుతో ఆడవలసి ఉంటుంది.

ఇంతకుముందు ఈ రెండు జట్లు ఒకసారి పోటీపడాయి, అప్పుడు కోర్టు కొంచెం ఆడుతూ వున్నప్పటికిపోలీసు జట్టుగెలిచింది. ముఖ్యంగా బాక్సర్ చూపిన ప్రతిభ అందుకు బాగా దోహదం చేసింది.

అఖిలభారత తపాలా శాఖ వాలీబాల్ పోటీలు

హైదరాబాద్, అక్టోబర్ 7— నిన్న ఇక్కడ పశే మైదానంలో జరిగిన అఖిలభారత తంతి తపాలా వాలీబాల్ పోటీలో 15-8, 15-9 తేడాతో ఆంధ్రప్రదేశ్ జట్టు మహారాష్ట్రను ఓడించింది.

మరొక అటలో ఉత్తర ప్రదేశ్ మద్రాసు జట్టును 7-15, 15-9, 15-3 తేడాతో ఓడించి ఆంధ్రజట్టుతో పోటీకి అర్హత సంపాదించింది.

ఉదయం జరిగిన పోటీలో పంజాబు జట్టు రాజస్థాన్ జట్టును 15-5, 9-15, 15-5 తేడాతో ఓడించింది. మధ్యప్రదేశ్ జట్టు మైసూరు జట్టును 15-10, 15-10 తేడాతో ఓడించింది.

ఆట ప్రారంభంలో ఆంధ్ర జట్టును మహారాష్ట్ర జట్టు బాగానే ఎదుర్కొన్నది. కాని చివరకు ఆంధ్రజట్టు చూపిన నైపుణ్యం ముందు అది లొంగుబాటు చూపక తప్పలేదు. ముఖ్యంగా జమీల్, జ్ఞానేశ్వర్‌లదాటికి మహారాష్ట్ర జట్టు తట్టుకోలేక పోయింది.

బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ రాష్ట్ర అహార పరిస్థితివల్ల తీవ్రాందోళన వ్యక్తపరచినట్టు పాట్నా వార్త.

వేటకు వెళ్లిన [illegible]

రాజోలు సమీపంలో

హైదరాబాద్, అక్టోబరు 7— రాజోలు 15 మైళ్ళదూరంలో కేశవదాసుపురం వద్దగల కొట్టుకొట్టి వద్దగల ఒక లోటులో దేవల వేటకు వెళ్ళిన ఆరుగురు జాలర్లలో ఒకరు మరణించినట్టు ఇక్కడకు అందిన అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఈ జాలర్లు తూర్పు గోదావరి జిల్లా కాకినాడకు సమీపంలో ఉన్న వగడపాట గ్రామానికి చెందినవారని తెలుస్తున్నది.

తిరువళ్లేలి - తిరుచెందూరు రోడ్డుసమీపాన 250 ఎకరాల స్థలంలో 30 లక్షల వ్యయంతో నిర్మించిన అనాటమీల్లకు సమీపంగా తిరువళ్లేలి మెడికల్ కాలేజి నూతన భవనాలకు కింపటి మంగళవారం నాడు చంద్రాను ముఖ్య మంత్రి శ్రీ భక్తవత్సలం ప్రారంభోత్సవం చేశారు.

నేడే చూడండి!
మ్యాట్నీతో ప్రారంభం

మాలాసిన్హా. ధర్మేంద్ర. తనూజా
దేవమాన్. జుబీవాకర్ నటించిన గురుదత్ ఫిలింస్
బహారెఫిర్ భీ ఆయేగీ
వసంతం మళ్లీ వస్తుంది!
సంగీతం ఓ.పి.నయ్యార్ దర్శకుడు సాహిద్ లతీఫ్
రాయల్ ఫిలింస్ లిమిటెడ్

వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్ — గుంటూరు
రాజకుమారి — విజయవాడ

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., VIJAYAWADA-2
Editor : Narla Venkateswara Rao